# నినాదం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 22 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


## శంకర్‌నాయక్‌పై
# భూకబ్జా కేసు

మాజీ ఎమ్మెల్యేపై మహిళ ఫిర్యాదు
సుబేదారి పీఎస్‌లో కేసు నమోదు..

వివరాలు 2లో

## పౌష్టికాహారం
# ప్రతి పౌరుడి హక్కు




- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి.
- విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం హెడ్ మాస్టర్ ల బాధ్యత.

వివరాలు 8లో

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై
# బహిరంగ విచారణ

- డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వరరావు
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో సమావేశం
- హాజరైన బీసీ కుల సంఘాలు, రాజకీయ ప్రతినిధులు
- అభిప్రాయాలు, విజ్ఞప్తుల స్వీకరణ..

**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్) :** స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల కోసం ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి బహిరంగ విచారణ చేపట్టినట్లు డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బూసాని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజల నుండి బహిరంగ విచారణ నిర్వహించారు. డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి బి.సైదులు అభ్యర్థనలను స్వీకరించారు. ఈసందర్భంగా కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర రావు



మాట్లాడుతూ.. బహిరంగ విచారణలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ బీసీ కులసంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించినట్లు చెప్పారు. ప్రజలు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యర్థనల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వివిధ కులసంఘాల నుండి డెడికేటెడ్ బీసీ కమిషన్ కు 105 అభ్యర్థనలు అందాయని అధికారులు వెల్లడించారు. హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ డీడీ రమేష్, బీసీ సంక్షేమశాఖ హనుమకొండ డీడీ జీ రాం రెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగామ జిల్లాల బీసీ సంక్షేమశాఖ అధికారులు పుష్పలత, నరసింహాస్వామి, రవీందర్ రెడ్డి, శైలజ, రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మహాధర్నాకు
# గ్రీన్ సిగ్నల్

షరతులతో 25న నిర్వహించాలంటూ
హైకోర్టు ఆదేశాలు
మానుకోటలో మోహరించిన పోలీసులు

ఎస్పీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ కవాతు..
ఘటనపై తీవ్రంగా స్పందించిన కేటీఆర్..
సీఎం రేవంత్‌రెడ్డిపై ఫైర్



వరంగల్ బ్యూరో, నినాదం(న్యూస్) మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు షరతులతో కూడిన అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 25న సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు పర్మిషన్ ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది.

వివరాలు 2లో

## లగచర్ల ఘటనలో
# పోలీసులు కోర్టు ధిక్కరణ

హైకోర్టులో పిటిషన్ వేసిన పట్నం నరేందర్ రెడ్డి భార్య

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):** లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖల్కెంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ పిటిషనర్ చేర్చారు.

వివరాలు 10లో




## ఘోర రోడ్డు ప్రమాదం

**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్):** జనగామ



జిల్లా కొడకండ్ల మండలం మొండ్రాయి, గిర్ని తండాలోని దుర్గమ్మ గుడి సమీపంలో జనగామ – సూర్యాపేట ప్రధాన రహదారిపై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం..ఆ ప్రమాదంలో తాటిపాములకి చెందిన ఇద్దరు భార్య భర్తలు తీవ్ర గాయల పాలై భర్త అక్కడే స్పాట్ లో మృతి చెందగా... తీవ్ర గాయాలపాలైన మహిళను జనగామ ఏరియా ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలించారు.

## రామ్ చరణ్ దర్గా వివాదం..
# క్షమాపణకు స్వాములు డిమాండ్

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):** అయ్యప్ప మాలధారణ వేసిన సినీ నటుడు రామ్ చరణ్ తేజ్ దర్గాను సందర్శించడం తీవ్ర దుమారం రేపుతోంది. మాలలో ఉండీ ఉర్సు ఉత్సవాల్లో ఎలా పాల్గొంటారని ప్రశ్నిస్తున్నారు. ఈ వివాదంపై హిందూ సంఘాలు తప్పుబడుతున్నాయి. చెర్రీ సతీమణి ఉపాసన దానిపై వివరణ ఇచ్చినా కూడా రామ్ చరణ్ క్షమాపణ చెప్పాల్సిందేనని అయ్యప్పస్వామి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

వివరాలు 2లో

## అద్దె బకాయిలు
# చెల్లించని మాజీ ఎమ్మెల్యే

నోటీసులు ఇచ్చిన స్పందించని ఆశన్నగారి జీవన్ రెడ్డి

మరోమారు బకాయిల కోసం ఫైనాన్స్ కంపెనీ నోటీసులు

09లో



## శంకర్‌నాయక్‌పై
# భూకబ్జా కేసు

మాజీ ఎమ్మెల్యేపై మహిళ ఫిర్యాదు
సుబేదారి పీఎస్‌లో కేసు నమోదు..

**సీరియస్‌గా తీసుకున్న యంత్రాంగం**

**గతంలోనూ బీఆర్‌ఎస్ నేతపై భూకబ్జా ఆరోపణలు..**

**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్):** మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నేత బానోత్ శంకర్‌నాయక్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా ఆయనపై భూ కబ్జాయత్నం కేసు నమోదైంది. హన్మకొండ హంటర్ రోడ్డు దుర్గాదేవి కాలనీలోని తన 497 గజాల స్థలాన్ని శంకర్‌నాయక్ .. ఆయన అనుచరులు కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని జల్లిపల్లి పద్మావతి అనే మహిళ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి స్థలంలో ఏర్పాటు చేసిన కంటెయినర్ హోంతోపాటు వస్తువులను ధ్వంసం చేయడంతోపాటు తన భర్త, కుమారుడిపై దాడి చేశారని, ఫోన్లను లాక్కున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేపై ఈనెల 20న ఆమె ఫిర్యాదు చేయగా సుబేదారి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ స్థలాన్ని ఎలాగైనా తమనుంచి లాక్కోవాలని చూస్తున్న బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే గతేడాది సైతం తన మనుషుల్ని పంపించి.. తమపై దౌర్జన్యం చేయించాడని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో సైతం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైమ్.నంబర్ 789/2023 న కేసు నమోదైందని, అయినా.. ఇప్పుడు మళ్లీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు శంకర్‌నాయక్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

## రామ్ చరణ్ దర్గా వివాదం..
## క్షమాపణకు అయ్యప్ప స్వాములు డిమాండ్

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):** అయ్యప్ప మాలధారణ వేసిన సినీ నటుడు రామ్ చరణ్ తేజ్ దర్గాను సందర్శించడం తీవ్ర దుమారం రేపుతోంది. మాలలో ఉండీ ఉర్సు ఉత్సవాల్లో ఎలా పాల్గొంటారని ప్రశ్నిస్తున్నారు. ఈ వివాదంపై హిందూ సంఘాలు తప్పుబడుతున్నాయి. చెర్రీ సతీమణి ఉపాసన దానిపై వివరణ ఇచ్చినా కూడా రామ్ చరణ్ క్షమాపణ చెప్పాల్సిందేనని అయ్యప్పస్వామి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మాల నియమాలకు విరుద్ధంగా వ్యవహరించిన రామ్ చరణ్ క్షమాపణ చెప్పాలని కోరుతున్నాయి.కడప నగరంలోని అమీన్‌పూర్ పెద్ద దర్గా ఉర్సు వేడుకల్లో రామ్ చరణ్ పాల్గొనడం.. అక్కడ ప్రార్థనలు చేయడం తీవ్ర దుమారానికి తెర రేపింది. అయ్యప్ప మాల వేసుకున్న స్వాములు రామ్ చరణ్ దర్గా సందర్శనను తప్పుబడుతున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం అయ్యప్ప జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) విలేకరుల సమావేశం నిర్వహించారు. జేఏసీ నాయకులు గాంధీ కృష్ణ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. 'అయ్యప్ప మాలధారణలో ఉండి అయ్యప్ప భక్తుల మనోభావాలను దెబ్బతీసిన మెగా హీరో రామ్ చరణ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. పవిత్రమైన అయ్యప్ప మాల ధరించి మాల నియమాలకు విరుద్ధంగా బొట్టును తొలగించడమే కాకుండా దర్గాను సందర్శించడం ధర్మానికి విరుద్ధమని స్పష్టం చేశారు. ధర్మాన్ని కాపాడతానంటూ ఓవైపు ఏపీ డిప్యూటీ సీఎం, రామ్ చరణ్ బాబాయి పవన్ కల్యాణ్ శ్రమిస్తుంటే అదే కుటుంబంలో జన్మించిన రామ్ చరణ్ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం విచారకరమని పేర్కొన్నారు. రామ్‌చరణ్ బేషరత్‌గా అయ్యప్ప భక్తులకు, యావత్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్ధృతంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# బీఆర్‌ఎస్ మహాధర్నాకు గ్రీన్ సిగ్నల్

- **షరతులతో 25న నిర్వహించాలంటూ హైకోర్టు ఆదేశాలు**
- **మానుకోటలో మోహరించిన పోలీసులు**



**వరంగల్ బ్యూరో, (నినాదంన్యూస్)** మహబూబాబాద్‌లో బీఆర్‌ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు షరతులతో కూడిన అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 25న సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు పర్మిషన్ ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్‌ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. మానుకోటలో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్‌ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో.. బీఆర్‌ఎస్ ముఖ్యనేతలంతా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో.. హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న ధర్మాసనం.. బీఆర్‌ఎస్ మహా ధర్నాకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా,, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో నేడు మానుకోటలో పోలీసులు 144 సెక్షన్‌అమలుచేశారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బలగాలు పట్టణంలో మోహరించి కవాతు చేపట్టారు.

**ఇదేం పాలనంటూ కేటీఆర్ ఫైర్**

బీఆర్‌ఎస్ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. ఇదేం పాలన అంటూ సీఎం రేవంత్‌పై ఘాటైన విమర్శలు చేశారు. మహబూబాబాద్‌లో ఇప్పుడు ఎన్నికలే లేవు.. మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు. అక్కడ గొడవలు ఏం జరగలేదు.. మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు..? అని ప్రశ్నించారు. అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతుంది..? అని ఆయన ట్విట్టర్‌లో ప్రశ్నించారు.

# ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా పనిచేయండి


- **వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**
- **మడికొండలోని పోలీస్ శిక్షణా కేంద్రంలో దీక్షాంత్ పరేడ్**
- **246 మంది స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్**



**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్):** శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, డిపార్ట్‌మెంట్ కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం ప్రజల సేవకు అంకితంకావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళకు పిలుపునిచ్చారు. తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకున్న 246 మంది స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళ (సివిల్) పాసింగ్ అవుట్ పరేడ్‌ను (దీక్షాంత్ పరేడ్) గురువారం మడికొండలోని సిటి పోలీస్ శిక్షణా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ముందుగా ట్రైనీ కానిస్టేబుళ్ళ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ కానిస్టేబుళ్ళ చేత సీటీసీ ప్రిన్స్‌పాల్ రవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది పోలీసులు మాత్రమేనని అన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతలను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజల హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా స్నేహపూర్వకంగా వ్యహరించాలని అన్నారు. ప్రలోభాలకు లొంగకుండా నీతి, నిజాయితీ విధులు నిర్వహించే పోలీసులకు సమాజంలో గౌరవ మర్యాదలు పెరగడంతో పాటు, అధికారుల గుర్తింపు వుంటుందన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన నాగరాజు, రవి, శశిధర్ గౌడ్‌లకు సీపీ జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, శ్రీనివాస్, వైస్ ప్రిన్స్‌పాల్ రమణబాబు, ఏసీపీలు తిరుమల్, సురేంద్ర, అనంతయ్య, ఆర్‌ఐ ఉదయ్‌భాస్కర్, శ్రీనివాస్, శ్రీధర్, స్పర్జన్‌రాజ్, ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్, మంగీలాల్, కిషన్‌తోపాటు ఎస్సైలు, ఆర్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఢల్లీలో కాలుష్యానికి తోడు పొగమంచు

**న్యూఢల్లీ,నవంబర్21(నినాదం):** దేశ రాజధాని నగరం ఢల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతున్నది. ఓ వైపు కాలుష్యంతో ఇబ్బందులుపడుతుండగా.. మరో వైపు భారీ మంచుదుప్పటి నగరాన్ని కమ్మేసింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలుష్యం నిరంతరం పెరుగుతుండడంతో ఢల్లీలోని పలు ప్రాంతాల్లో గురువారం వాయు నాణ్యత సూచీ (ఒఖీఎ) 400 దాటడంతో గ్యాస్ ఛాంబర్‌గా మారింది. ఫలితంగా జనం ఊపిరిపీల్చుకునేందుకు తిప్పలు పడుతున్నారు. ఎక్కువగా ఆరుబయట తిరుగుతుండడంతో ఛాతిలో మంట, కళ్లలో మంటగా ఉంటుందని వాపోతున్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (అఖఅః) డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటలకు ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 405గా రికార్డయ్యింది. ముండ్కాలో 413, బవానాలో 418, అశోక్ విహార్‌లో 414, ఐటీవోలో 355, జహంగీర్‌పురి 435, రోహిణి 407 రికార్డయ్యింది. నజాఫ్‌గఢ్ 366, ఆర్‌కేపురం 387, పంజాబీ బాగ్ 407, సోనియా విహార్ 394, ద్వారకా సెక్టార్-8 వద్ద 401 నమోద్కెంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ ప్రకారం.. నగరంలో వాయువ్య దిశ నుంచి గంటకు ఎనిమిది కిలోవిరీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. శుక్ర, శనివారాల్లోనూ గాలులు కొనసాగే అవకాశం ఉందని చెప్పింది. అదే సమయంలో దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని.. దాంతో గాలి నాణ్యత మరింత పడిపోతుందని అధికారులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఉత్తరభారతంలో రాబోయే ఐదురోజుల పాటు దట్టంగా పొగమంచు కురిసే అవకాశం ఉందని అంచనా. ప్రస్తుతం ఎన్‌సీఆర్ పరిధిలో గాలి విషపూరితంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది.



50శాతం మంది ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం విధానాన్ని అమలు చేస్తున్నది. ఢల్లీ ప్రభుత్వంలోని 80 విభాగాలు, వివిధ ఏజెన్సీలతో పాటు ఢల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య దాదాపు 1.40 లక్షలుగా ఉన్నది. అలాగే, గురుగ్రామ్‌లోని ఐటీ కంపెనీలు సైతం ఉద్యోగులకు ఇంటి నుంచే పని చేసే అవకాశం కల్పిస్తున్నది. గురుగ్రామ్, సోనిపట్, ఫరీదాబాద్‌తో పాటు ఎన్‌సీఆర్‌లోని పలు నగరాల్లో కాలుష్యం కారణంగా కళాశాలలు మూతపడ్డాయి.

# ఒక్కసెంటు భూమి కూడా తీసుకోడానికి వీలుకాలేదు

- ఫార్మా ఏర్పాటును తిరస్కరిస్తున్నాం
- వ్యవసాయ యోగ్యమైన భూములను లాక్కొంటారా?
- దొరల భూములు తీసుకుని ఫార్మా కట్టే దమ్ముందా
- రేవంత్ రెడ్డికి తమ్మినేని వీరభద్రం సవాల్
- ఇదేనా మీరిచ్చిన ఏడో వాగ్దానమంటూ ఘాటు విమర్శ
- ఇక్కడి రైతులది న్యాయపోరాటం
- రైతుల పక్షాన మేముంటామంటూ భరోసా





**కొడంగల్ నినాదం :** లగచర్ల ఘటనలో లగచర్ల రోటిబండా తాండ పులిచర్ల తాండ రైతుల చెంతకు గురువారం రోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తోపాటు పది మిత్రపక్షాల నాయకులు వెళ్లి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. లగచర్ల వెళ్తుండగా దారిపక్కనే ఉన్న పొలాల్లో కందిపంట కోతలు కోస్తున్న మహిళా రైతుల దగ్గరకు కమ్యూనిస్టు నాయకులు వెళ్ళి మాట్లాడారు. అక్కడి నుండి సమీపంలోని రోటిబండా తాండకు వెళ్లి అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. వారితో రైతులు మాట్లాడుతూ భూములు ఇవ్వం అని నిర్భయంగా తెలిపారు.

**మాది భూపోరాటం- భూమి పోతే మాప్రాణం పోతది**
**-రోటిబండా తాండ రైతులు**

వాస్తవ పరిస్థితి ని తెలుసుకోడానికి వచ్చినకమ్యూనిస్టు నేతలతో అక్కడి రైతులు మాట్లాడుతూ మేం చేస్తున్నదీ భూపోరాటం అని ఇందులో ఏరాజకీయ నాయకుడి ప్రమేయం లేదని అన్నారు. వ్యవసాయ పంటరుణాల (క్రాపులోన్) కోసం బ్యాంకు లకు వెళ్ళిన సందర్భంలో బ్యాంకు అధికారులు మీభూమి లో ఫార్మా కంపనీలు ఏర్పాటు కోసం ప్రభుత్వం మీభూములు తీసుకుంటుంది కాబట్టి లోను ఇవ్వమనీ తెలపడంతో గత ఎనమిది నెలలుగా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్ళి మాభూములు తీసుకోవద్దని వినతిపత్రాలు సమర్పించామనీ, రాస్తారోకోలు, ధర్నాలు ఎన్నో సార్లు చేశామని అయినప్పటికీ ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకుండా, ప్రజాభిప్రాయ సేకరణకు రావడంతో మా భూములు తీసుకోడానికి వచ్చారనీ కోపంతో కలెక్టర్ గోబ్యాక్ నినాదాలు చేస్తుండగా అల్లర్లు జరిగాయి కానీ ఇందులో మమ్మల్ని ఎవరూ ఉసిగొల్పలేదనీ రైతులు చెప్పారు. ఆరోజు అర్ధరాత్రి మా ఇండ్లలో కి పోలీసులు దూసుకువచ్చి కొందరిని తీసుకెళ్లి జైల్లో బెట్టారనీ, ఇంకొందరు ఎక్కడున్నారో కూడా తెలియడం లేదని, తాండాలలో పోలీసులు పహారా కాస్తున్నారనీ, భయంభయంగా జీవిస్తున్నామనీ, మాకు రక్షణ కల్పించాలని కమ్యూనిస్టు నేతలతో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఈప్రాంతం లో మాతాతల నుంచి ఉన్న కొద్ది పాటి పొలంలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామనీ, ఇది వదిలి ఎక్కడికి పోలేమనీ,భూములు తీసుకుని సరిపడేంత నష్టపరిహారం ఇచ్చిన వారిచ్చేది మాకు శాశ్వతం కాదని, ఈభూములు తీసుకుంటే మా ప్రాణాలు కోల్పోతామనీ తెలిపారు. ఈ భూముల కంటే మాకు ఏదీ ఎక్కువ కాదన్నారు. చావడానికైనా సిద్ధపడతాము కానీ భూములు మాత్రం వదులుకోలేమనీ ఘంటాపథంగా తెలిపారు. నమ్మి ఓట్లేసి గెలిపించి ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రి ని చేస్తే ఏడాది దిరగ ముందే మాకు వెళ్ళగొట్టడానికీ పొగబెట్టారనీ ఆవేదన వ్యక్తంచేశారు. అక్కడే ఉన్న కొంతమంది వృత్తి విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలు మాట్లాడుతూ, మాభూములు తీసుకుని రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసే ఫార్మా కంపనీలో ఉద్యోగాలు చేయడానికేనా? మేం చదువుతున్నది? ఇందుకేనా? మేం ఆయనను గెలిపించుకున్నదీ, ఉన్న కొద్దీ పాటి భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ మమ్మల్ని చదివిస్తున్న మాతల్లిదండ్రులకు, మాకు నష్టపరిహారం కింద ఏమిచ్చినా సరిపోదంటూ ఆక్రోశించారు. లగచర్ల గ్రామంలో వికలాంగునితో మాట్లాడగా తన కొడుకును జైలులో ఉంచారనీ, భూమి లేకపోతే ఉండలేమనీ తన కొడుకును జైలు నుంచి విడిపించాలనీ అన్నాడు.

**భూములు తీసుకోవడం అంటే రైతుల జీవితాలు బుగ్గిపాలు చేయడమే**
**-సిపిఐ సిపిఎం వామపక్షనాయకులు**

ప్రజల అభిప్రాయాలు, ఘటనకు సంబంధించిన వాస్తవాలను తెలుసుకున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ రాష్ట్ర నాయకురాలు పశ్య పద్మ, మాస్ లైన్ నాయకురాలు రమ, న్యూడెమోక్రసీ నేతలు గోవర్ధన్, ఆకుల పాపన్న లు మాట్లాడుతూ, ప్రజల ఆమోదం లేకుండా భూములు లాక్కోవడం చట్టవిరుద్ధమనీ, ఒక్క సెంటు భూమి కూడా కోల్పోడానికి వీలులేదనీ,ఫార్మా రద్దు కోసం పోరాడటానికి మీతో మేముంటామన్నారు. భూములు లాక్కోవడంలో రాజకీయ పార్టీల నాయకులు ఒకరి మీద మరొకరు నోటిదురుసుతో మాట్లాడుతున్నారనీ, నోటి దురుసును తగ్గించుకోవాలని హితువు పలికారు. గత ప్రభుత్వం హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఫార్మా కంపనీల కోసం సేకరించిన 13000 ఎకరాల భూమి ఎక్కడ పోయింది, అక్కడ ఫార్మా ఏర్పాటు చేయకుండా, పచ్చటి పంటలు పండిస్తున్న ఇక్కడి రైతుల భూములు తీసుకోవాల్సిన అవసరమేముందనీ ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో సాగు నిటి ప్రాజెక్టు ల విషయంలో ఈప్రాంతమంతా పర్యటించామనీ, ఆపోరాటంలో రేవంత్ రెడ్డి తమతో నడిచారనీ, ఆపర్యటనలో ఈప్రాంత మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి పేరిట 1156 ఎకరాల సీలింగ్ భూమి ఉందనీ ఆనాడే చెప్పామనీ రేవంత్ రెడ్డి గురునాథ్ రెడ్డి భూమి ని తీసుకోకుండా,ఈ ప్రభుత్వం గుడ్డిగుర్రాల పళ్ళు తోముతుందా యనీ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ పేదల భూములు తీసుకోవడాన్ని తప్పుపట్టారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే పేదల భూములు వదిలేసి గురునాథ్ రెడ్డి దగ్గర ఉన్న1156 ఎకరాల సీలింగ్ భూములు తీసుకుని ఫార్మా లేదా ఇండస్ట్రీయల్ పార్కు లు ఏర్పాటు చేయాలనీ, ఈవిషయంలో రేవంత్ రెడ్డి తోమేము కూడా నడుస్తామన్నారు. నారాయణ పేట-కొడంగల్ ప్రాజెక్టు ద్వారా ఇక్కడి రైతులకు జలాలను తీసుకువచ్చేం దుకు ప్రారంభించిన ఎత్తిపోతల పథకం ఫార్మా కంపనీ లకు నీరందివ్వడానికేనా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారంటీ ల వాగ్ధానాలు చేసిందనీ, రేవంత్ రెడ్డి ఏడో వాగ్ధానం గా ప్రజాస్వామ్య పాలనలో స్వేచ్ఛ నందిస్తానన్నారనీ నేడు అదెక్కడా కనిపించడం లేదన్నారు. హైడ్రా విషయంలో గానీ, మూసీ ప్రక్షాళన లో గానీ, గ్రూపు వన్ పరీక్షల విషయంలో గానీ నేడు లగచర్ల ఫార్మా కంపనీ ఏర్పాటు విషయంలో గాని ప్రజలతో గానీ, కమ్యూనిస్టు కమ్యూనిస్టు పార్టీలతో గానీ ఏనాడూ చర్చలు జరపకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందనీ, ఏడో వాగ్ధానం ఏమైందనీ విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని లగచర్ల కు బయలు దేరిన తమను అడుగడుగునా పోలీసులు ఆపుతున్నారనీ అన్నారు. ఇప్పటికైనా ఫార్మా ఏర్పాటును రద్దుచేయాలని, రద్దు చేయకపోతే వామపక్షాలన్ని ఏకమై లగచర్ల రైతుల పక్షాన మరోపోరాటానికీ సిద్ధపడతామనీ హెచ్చరించారు. లగచర్ల ఘటన విషయంలో ఇక్కడి రైతులను అరెస్టు చేయడం సరికాదని, భేషరతుగా రైతులందరినీ జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఫార్మా కంపనీల ద్వారా తయారవుతున్న మెడిసిన్స్ పొరుగు రాష్ట్రాలకు ఎగువుతి అవుతున్నాయనీ, ఈ రాష్ట్రంలో 80 రకాల పరిశ్రమలు ఉన్నాయని వాటి క్రింద వేల ఎకరాల భూములు ఖాళీగా ఉన్నాయనీ, ప్రభుత్వం ఫార్మా లేదా ఇండస్ట్రీయల్ పార్కులు ఏర్పాటు చేయాలనుకుంటే అక్కడ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక్కడ ఏర్పాటు చేసే ఫార్మా కంపనీ ఇక్కడి రైతులకు ఉపయోగపడదనీ అన్నారు. నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈప్రాంతం తొండలు గుడ్లు పెట్టడానికి పనికిరాదన్నారు. కానీ ఇక్కడ భూములు చూస్తుంటే రైతులకు ఏటా రెండుపంటలకు యోగ్యమైన భూమి ఉందన్నారు. పంటలు పండిస్తున్న భూముల్లో ఫార్మా ఏర్పాటు చేయరాదని,సూచించారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గోవర్ధన్, పాపన్న, మాస్ లైన్ కార్యవర్గ సభ్యురాలు రమ, ఆర్ ఎస్పీ రాష్ట్ర నాయకులు జానకి రాములు వామపక్ష నాయకులు రాజా రమేష్, రాజయ్య, ఎస్ ఎల్ పద్మ, పండిట్ విజయలక్ష్మి, సిపిఐ సిపిఎం జిల్లా నాయకులు, ఎం. వెంకటయ్య లు, మైపాల్,వెంకట్రావు, బుస్స చంద్రయ్య,గీతామహేందర్ పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య వైద్యం అందరికి అందించాలి

- మండల కన్వీనర్ బొంకూరి రాజు



**ఎల్కతుర్తి/భీమదేవరపల్లి నవంబర్ 21 (నినాదం న్యూస్):** అణగారిన వర్గాల పేద ప్రజల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తూ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల డిప్యూటీ తహసిల్దార్ భద్రు నాయక్ కు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మంద రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్య,వైద్యం,ఉపాధి పేద ప్రజలకు అందకుండా కార్పొరేటీకరణ శరవేగంగా జరుగుతుంది నాయకుల అండ తో కార్పొరేట్ సంస్థలు పేద ప్రజల జీవితాలను చిద్రం చేస్తున్నాయి. పేద ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలైన విద్య వైద్యం, రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఒకే రకమైన విద్య వైద్యం ఉచితంగా ప్రభుత్వమే అందించాలి అర్హులైన వారికి ఒక ఎకరం భూమి ఇవ్వాలి నాలుగు గదుల ఇల్లును నిర్మించి ఇవ్వాలి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు ఈ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని లేనిపక్షంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై ధర్మ పోరాటం చేయబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంద రమేష్ ఎల్కతుర్తి మండల కన్వీనర్ బొంకూరి రాజు మండల నాయకులు ఎల్తూరి రాజేష్ జూపాక ప్రశాంత్ మరియు బహుజన నాయకులు కృష్ణకర్ పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం



**అల్వాల్, నవంబర్ 21( నినాదం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మల్కాజ్గిరి నియోజకవర్గం అధ్యక్షుడు పుట్నాల కృష్ణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనరల్ సెక్రటరీ పట్లోళ్ల సురేందర్ రెడ్డి విలేకరుల సమావేశం చేశారు వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం 24 న ఆదివారం సంజీవరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుటకు సన్నాహాలు ఏర్పాటు చేస్తున్నామని ఉదయం 9 గంటల నుంచి బోనాలు బతుకమ్మ వేడుకలు ఊరేగింపుగా హాలు వరకు ఉంటాయని తదనంతరం మల్కాజిగిరి నియోజకవర్గం పార్టీలకు అతీతంగా ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని వారు తెలియపరిచారు ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాసరావు హాజరైతారని విలేకరుల సమక్షంలో తెలిపారు తదనంతరం భోజనం ఏర్పాటు చేశారని సకాలంలో ఉద్యమకాలు రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో శోభన్ బాబు, సంతోష్ ,డోలి సుదీర్, వెంకటేష్ యాదవ్ ,ఉద్యమకారులు పాల్గొన్నారు

# రోడ్డు కోసం రోడ్డెక్కిన ప్రజలు

**- చలిలో భరత్ నగర్ వీధిలో నిరసన బటాయింపు**



**అల్వాల్, నవంబర్ 21( నినాదం న్యూస్) :** అల్వాల్ మున్సిపల్ కౌకూర్ పరిధిలోని భరత్ నగర్ ప్రధాన దారిలో 18 ఫీట్ల రోడ్డు మంజూరు అవ్వగా 30 ఫీట్ల రోడ్డు విస్తరణ చేయాలని ప్రజల నుండి డిమాండ్ వున్న విషయం తెలిసిందే అయితే 30 ఫీట్ల రోడ్డు విస్తరణ డిమాండ్ పై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్, అధికారులు స్పందించకపోవడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 30 ఫీట్ల రోడ్డు వేయాలంటూ గత రాత్రి నుండి చల్లని చలలో కూడా చలిని లెక్కచేయకుండా లెక్కచేయకుండా ప్రజలు చీకట్లో భరత్ నగర్ రోడ్డు పై బైటాయించి ధర్నాకు దిగారు.ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు

# బికేఎంయూ కరపత్రం ఆవిష్కరణ

**- జిల్లా మహాసభలను విజయవంతం చేయండి**
**- జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి**



**భీమదేవరపల్లి నవంబర్ 21 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద గురువారం బి కే ఎం యు జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని మంచాల తిరుపతి ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 23 24 తేదీలలో ధర్మసాగర్ మండలం పెద్ద పెండాలలో జరుగుతున్న హనుమకొండ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవినీతి సాకుగా చూపి గ్రామీణ నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పక్కన పెట్టేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ గ్రామీణ ఉపాధి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి రోజువారి వేతనం 252 గా ప్రస్తుతం ఉన్న వేతనాన్ని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 700 వరకు పెంచాలని అన్నారు. గ్రామాలలో పేదలందరికీ ఉపాధి లక్ష్యంగా మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కమ్యూనిస్టు పార్టీ ఒత్తిడి వల్ల తీసుకువచ్చామని అన్నారు. భీమదేవరపల్లి మండలంలో హుస్నాబాద్ స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పోటీ చేస్తున్న సందర్భంలో సమ్మక్క గుట్ట వద్ద ఇళ్ల స్థలాల కొరకు గుడిసెలు వేసుకున్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు, కానీ గెలిచి సంవత్సరం అవుతున్న ఇప్పటికీ వారిని పట్టించుకోవడంలేదని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎంయు జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి మండల నాయకులు చెంచు కుమార్ స్వామి కవ్వం పెల్లి కిషన్ గౌరవెల్లి అరుణ్ నాగిశెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



**మల్లాపూర్, నవంబర్ 21 (నినాదం న్యూస్):** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం వాల్గొండ గ్రామంలో గంగపుత్ర యూత్ సభ్యులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. రుత్త గౌతం , పల్లికొండ రాకేష్, గడ్డం మహేష్, దువక రాజేందర్, ఎల్ల రవి , పందిరి రాజేశ్, గుముల నరేష్, దువక రాజు, అలిపురం సంజయ్, కల్లెడ సాయి కుమార్, పందిరి రవి పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన, ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల నవంబర్ 21(నినాదం న్యూస్) :** చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఆయన రైతులకు సూచించారు. రైతులు ఆరబెట్టిన పత్తిని తీసుకు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. ఆలూర్ గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం ఈ ప్రాంత రైతులకు అనుకూలంగా ఉంతుందని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ మాట్లాడుతూ , 8 శాతం తేమ ఉన్నప్పుడే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని, తేమ శాతం పెరిగితే మద్దతు ధర తగ్గుతుందన్నారు. 9 శాతంనకు రూ.7,445.79, పది శాతానికి రూ.7,370.58, 11 శాతానికి రూ.7,295.37, 12 శాతానికి రూ.7,220.16 చెల్లిస్తారని వివరించారు. పత్తిలో తేమ శాతం 12కంటే ఎక్కువ ఉన్నట్లైతే సీసీఐ కొనుగోలు చేయదని తెలిపారు. రైతులు తమ పత్తిని తేమ శాతం తక్కువగా ఉండేలా ఆరబెట్టి, చెత్తాచెదారం లేకుండా శుద్ధి చేసి సమీపంలోని కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని పెంటయ్య గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ , మాజీ పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు,రైతులు, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం..**

షాబాద్ మండలం సర్దార్ నగర్ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి పీఏసీఎస్ సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని ఎమ్మెల్యే యాదయ్య రైతులను కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ రైతులందరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణా రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, రైతులు, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత మత్తు మందుకు దూరంగా ఉండాలి : ఎస్ఐ చలికంటి నరేష్

**గరిడేపల్లి,నవంబర్ 21(నినాదం న్యూస్) :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ చలికంటి నరేష్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల %ఠ% కళాశాలలో ప్రిన్సిపల్ జె ప్రసన్నకుమారి ఏర్పాటు చేసిన మత్తుమందుకు దూరంగా ఉందాం మంచి భవిష్యత్ నిర్మించుకుందాం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ దూరంగా ఉండండి పుస్తకాలకు దగ్గరవ్వండి అని పిలుపునిచ్చారు.సెల్ ఫోన్ వీడండి చేతిలో బుక్ పట్టండి అని అభిలాషించారు.యువత డ్రగ్స్ కు అలవాటు పడడం వల్ల దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపీ ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారి,నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం ప్రతీ ఒక్కరు గమనించాలన్నారు.ప్రిన్సిపల్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ యువత మత్తుకు దూరంగా ఉండి మీ కలలను సాకారం చేసుకోవాలన్నారు.మీ



భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందని,మంచి మార్గం వైపు పయనిస్తే సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ, మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

# డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే వినతిపత్రం



**అల్వాల్, నవంబర్ 21( నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్ల సమస్యల పై స్థానిక కార్పొరేటర్ల. ప్రజలతో తో కలిసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ ఐ.ఎ.ఎస్. ను, కలిసిన ఎమ్మెల్యే న మర్రి రాజశేఖర్ రెడ్డి.మచ్చబోల్లారం డివిజన్ పరిధిలోని ఏడు కాలనీల డ్రైన్ ఔట్లేట్ సమస్య శ్రీదామ్ కాలనీ,మడికట్ల బస్తీ వరదనీటి సమస్య, అల్వాల్ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ లైబ్రరీ ఏర్పాటు చేయాలని, మూడు డివిజన్లలో సంబంధించి ఇదివరకే ఎమ్మెల్యే పంపించిన ప్రతిపాదనల నుమంజూరు చేయించాలని, ముఖ్యంగా కోరారు.ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, డోలి రమేష్, శరణగిరి, పవన్ ,ప్రశాంత్ రెడ్డి , సతీష్ , సురేష్ తదితరులు ఉన్నారు.

# ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఈనెల 23, 24న ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, జనవరి 01 నాటికి 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫాం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫొటో గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫాం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబరు 24 నాటికి పరిష్కరిస్తారని అన్నారు. 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# మాలల ఒత్తిడితో ఎస్సీ వర్గీకరణను జాప్యం చేస్తున్న సీఎం

**- ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటమే మార్గం**

**- ఈ నెల 30 న ఎమ్మార్పీఎస్ జమ్మికుంట మండల కమిటీ ఎన్నిక**

**- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ**



**జమ్మికుంట, నవంబర్ 21 (నినాదం న్యూస్) :** ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. గురువారం జమ్మికుంట మండలం అనుబంధ సంఘాల సమీక్ష సమావేశాన్ని తునికి వసంత్ మాదిగ అధ్యక్షతన జమ్మికుంట లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు.కొంత మంది మాల ఎంఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనను , చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు అని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొత్బలం ఉందని అన్నారు.మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పోయడని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెనుకుంట్ల సాగర్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు ఎర్ర ఆదిత్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాంపెల్లి శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు దండు అంజయ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికారప్రతినిది అంబల రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అంబాల మధున య్య మాదిగ ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి గుండ్ల గణపతి మాదిగ నాయకులు మోలుగురి అశోక్ మాదిగ జిల్లా నాయకులు రాచపల్లి సదానందం దొడ్డే అనిల్ మాదిగ రాచపల్లి నవీన్ మాదిగ మరాంపల్లి సంపత్ మాదిగ పాల్గొన్నారు.

# రెడ్డి గాండ్ల కులస్థులను బీసీలుగా పరిగణించవద్దు.. 1

**- తెలంగాణ రాష్ట్ర బీసీ డెడికేటెడ్ కమీషన్ చైర్మెన్‌కు విన్నవించిన బీసీ కులసంఘాల నాయకులు**



**కాటారం, నవంబర్ 21, నినాదం న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రెడ్డి గాండ్ల కులస్థులను బీసీలుగా గుర్తించవద్దని కాటారం డివిజన్ లోని బిసి కులసంఘాల నాయకులు తెలంగాణ వెనుకబడిన తరగతుల డేడికేటెడ్ కమీషన్ ఛైర్మెన్ బూసాని వెంకటేశ్వర్లకు గురువారం వినతిప త్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం లో స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల గుర్తింపు పేర్గొనే అంశంలో డేడికేటెడ్ కమీషన్ బహిరంగ విచారణ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో హన్మకొండ కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో అఖిల గాండ్ల సంక్షేమ సంఘం కాటా రం డివిజన్ అధ్యక్షులు నిడిగొండ మైనర్ బాబు మాట్లా డుతూ.. రెడ్డి గాండ్ల కులస్తుల కు గతంలో జారీ చేసిన తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని బీసీలుగా గుర్తించరాదని, మా ప్రాంతంలో ఉన్న అన్ని బిసి కులాలకు న్యాయం చేయాలని విన్నపిం చారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్, సముద్రాల తిరుపతి, విజయగిరి సమ్మయ్య, ముక్కెర వినోద్ గౌడ్, వెన్నంపల్లి మహేష్ తదిత రులు పాల్గొన్నారు.

# నాటు వైద్యం ప్రాణాలకే ప్రమాదం

**- జంగాలపల్లిని సందర్శించిన నిమ్స్ వైద్యబృందం**

**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఆనారోగ్యానికి గురైతే నాటు వైద్యం చేయించుకుంటే ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంటుందని నిమ్స్ వైద్య బృందం పేర్కొన్నారు. ములుగు జిల్లా రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జంగాలపల్లి గ్రామాన్ని నిమ్స్ వైద్య బృందం సందర్శించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని అవగాహన సదస్సును పరిశీలించి, వైద్య సిబ్బంది అందించిన, సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యబృందం సభ్యులు మాట్లాడుతూ నాటు వైద్యులను సంప్రదించి వైద్యం తీసుకొని ప్రాణాల మీదికి కొని తెచ్చుకోకూడదని, అవసరానికి మించి రెగ్యులర్గా పెయిన్ కిల్లర్ వాడకూడదన్నారు. అనారోగ్యంగా ఉంటే ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లచే చికిత్స చేయించుకోవాలని సూచించారు. మూడు రోజులు అందించిన సేవలు రక్త పరీక్షల రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు. అటు తరువాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులను టీ హబ్ కేంద్రాన్ని రేడియోలోజి హబ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర



డాక్టర్. ప్రసాద్ ఇంచార్జ్ మాస్ మీడియా అధికారి సంపత్ జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపత్ రావు , ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు డాక్టర్ ప్రేమ్ సింగ్ డాక్టర్ నవ్యరాణి ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు సూపర్వైజర్ దేవేందర్ ల్యాబ్ టెక్నీషియన్లు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలమర్రి రఘుపతి మృతి పట్ల సంతాపం



**చౌటుప్పల్ నవంబర్ 21( నినాదం న్యూస్) :** పిల్లలమర్రి రఘుపతి మృతి పట్ల సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ లు అన్నారు. చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన పిల్లలమర్రి రఘుపతి మృతదేహాన్ని గురువారం వారు సందర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలమర్రి రఘుపతి చేనేత రంగానికి అనేక సేవలు అందించాలని కొనియాడారు. ఆయన మృతి చేనేత రంగానికి తీరనిలోటన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు తడక మోహన్ బండారు నరసింహ, దబ్బటి బక్కయ్య, తడక రామాంజనేయులు, బత్తుల శంకర్, తడక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీలు జ్ఞానాన్ని పెంపొందిస్తాయి

**- ఎంఈఓ మేనక**

**మంగపేట, నవంబర్ 21(నినాదం న్యూస్ ) :** చెకుముకి విజ్ఞాన సామర్థ్య పరీక్ష పోటీలు విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందిస్తాయని ములుగు జిల్లా మంగపేట ఎంఈఓ పొదెం మేనక అన్నారు. గురువారం మంగపేట మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కొండ చెంచయ్య, ఎంఈఓ మేనక అధ్యక్షతన చెకుముకి పోటీలు ఏర్పాటు చేశారు. కాగా మండలంలోని కమలాపురం, తిమ్మంపేట, మల్లూరు, రాజుపేట గ్రామాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలతో పాటు కోమటిపల్లి, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలలైన ఆర్ఎంసి, ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఈ చెకుముకి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో విద్యార్థులకు ఆంగ్లము, గణితము, విజ్ఞాన శాస్త్రము అంశాల్లో పరీక్షలు నిర్వహించారు. కాగా ఆంగ్ల మాధ్యమంలో రాజుపేట జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు బి దివ్యశ్రీ, హర్షవర్ధన్, విష్ణు లు, తెలుగు మాధ్యమంలో మంగపేట జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్.కె నాజ్రీన్, షిఫా, తహరీన్ భువనేష్ ప్రైవేటు పాఠశాలల నుండి ఆర్ఎంసి పాఠశాలకు చెందిన విద్యార్థులు త్రినిది మనోజ్ లోకేష్ కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థులు యశస్విని, శృతిన ఈ పోటీల్లో సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ మేనక తెలిపారు. విద్యార్థి విజ్ఞాన శాస్త్రాల పట్ల ఆసక్తిని కలిగి ఉండి శాస్త్రీయ



దృక్పథాన్ని వైఖరిని పెంపొందించు కోవడంతో పాటు మూఢనమ్మకాలను పారద్రోలాలని ఈ సందర్భంగా ఎంఈఓ మేనక విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు జ్వాలా ట్రస్ట్ నిర్వాహకులు నరేష్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కమలాపురం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటస్వామి, క్రాంతి, పురుషోత్తం, సతీష్, నాగేందర్, జోష్ణ, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పురులో మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



**భీమదేవరపల్లి నవంబర్ 21 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలో గురువారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సుంచు కృష్ణ కుటుంబానికి పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. గత కొంతకాలంగా పెద్ది వసంతా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పెద్ది వెంకటనారాయణ గౌడ్ పెద్ద మనసుతో ఆపదలో ఉన్నవారికి చేయూతనిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గట్టు ప్రభాకర్ మంద సమ్మయ్య కే జనార్ధన్ ఆరకాల కొమురయ్య కొమ్ముల రవీందర్ డి రాజు గడిపే మొగిలి తూముల లింగయ్య కుమారస్వామి గడిపల్లి లింగయ్య నీరటి మొగిలి తూముల రాజమౌళి సిహెచ్ రమేష్ నల్లగొండ మురళి పాల్గొన్నారు.

## టైపిస్ట్ విధులకు రాకపోవడంతో
# ఖాళీగా ఉన్న కుర్చీ

**- విధులకు హాజరు కాని టైపిస్ట్ - ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**మంగపేట, నవంబర్21 (నినాదం న్యూస్) :** ములుగు జిల్లా మంగపేట మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్ట్ గత రెండు రోజులుగా విధులకు హాజరుకాకపోవడంతో మండల పరిషత్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ప్రజాపాలన కార్యక్రమంలో తాము చేసుకున్న దరఖాస్తులకు సంబంధించి తమకు వర్తించని పథకం ఎందుకు రావడంలేదో తెలుసుకోవడం కోసం మండలంలోని పలు గ్రామాల నుండి ఎంపీడీఓ కార్యాలయంకు వచ్చిన వారు టైపిస్ట్ అందుబాటులో లేక వెనుదిరిగి పోతున్నారు. అంతే కాకుండా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకి సంబందించిన డేటా ఎంట్రీ ప్రక్రియ ప్రారంభమైంది. ఇలాంటి పరిస్థితిలో టైపిస్ట్ విధులకు రాకపోవడంతో ప్రజలే కాకుండా తాము కూడా ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ రాజ్ శాఖకు చెందిన కొంతమంది చర్చించుకుంటున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి మంగపేట మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్ట్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అటవీ శాఖలో అక్రమాలకు అడ్డుకట్ట

**- అటవీశాఖలో 'ఒకే దేశం-ఒకే అనుమతి' అమలు**

**- ప్రజలకు సత్వర అనుమతులు**

**కోదాడ, నవంబర్ 21(నినాదం న్యూస్):** అటవీ శాఖలో ఇక అనుమతులు సులువే. దేశవ్యాప్తంగా ఒకే విధానం అమలు చేస్తుండటంతో కార్యాలయం లో నిరీక్షణకు తెరపడినట్లే. అటవీశాఖలో ఒకే దేశం-ఒకే అనుమతి (వన్ నేషన్-వన్ పర్మిట్) విధానం అమల్లోకి వచ్చింది. కలప, వెదురుతో పాటు ఆటవీ ఉత్పత్తులను దేశంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా తరలించేందుకు కల్పిస్తుంది. ఇదంతా ఆన్లైన్ వేదికగా జరగడంతో క్షేత్రస్థాయిలో అనుమతులు ఇక సులభమే. కలప ఉత్పత్తుల తరలింపులో కొందరు సామిల్ నిర్వాహకులు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలున్న నేపథ్యంలో ఈ విధానంతో అడ్డుకట్ట పడనుంది.

**ఆన్లైన్ పారదర్శక విధానం...**

ఆన్లైన్ లో దరఖాస్తు చేయడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. కార్యాలయం, అధికారుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. దరఖాస్తును పరిశీలించి అను మతులు జారీచేయాల్సిన బాధ్యత అధికారులదే. ఒకవేళ తిరస్కరించినా తగిన కారణం చూపాల్సిందే. దీనివల్ల సాధారణ ప్రజానీకానికి ప్రయోజనం కలుగుతుంది. కేవలం కలపనే కాదు.. వెదురు. అడవుల్లో దొరికే ఇతర ఉత్పత్తులు ఏవైనా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని మనకు కావాల్సిన ప్రదేశానికి తరలించేందుకు అవకాశం ఏర్పడింది. కేవలం మన జిల్లా, రాష్ట్రం పరిధిలోనే కాదు.. దేశంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వీటిని తీసుకెళ్లేందుకు ఈ అనుమతి సరిపోతుంది. నూతన విధానంపై ఇప్పటికే జిల్లా పరిధిలోని సామిల్, టింబర్ డిపో నిర్వాహకులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఆన్లైన్ విధానం ఎలా పనిచేస్తుంది. ఎలా దరఖాస్తు చేయాలి, ఏ వివరాలు నమోదు చేయాలి.ఎంత కాలంలోఅనుమతులొస్తాయి.. ఇలా అన్నిర కాల అంశాలను వారికి వివరించారు. సందేహాలను నివృత్తి చేశారు.

**ఎన్టీపీఎస్ పోర్టల్లోనే దరఖాస్తు**

కొత్త విధానంలో అనుమతులు పొందేందుకు నేష నల్ ట్రాన్సిట్ పాస్ సిస్టం (ఎన్టీపీఎస్) పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలి. పేరు, ఫోన్ నెంబర్ వివరాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వాటి ఆధారంగా పోర్టల్లో లాగిన్ అయి మనకు కావాలి ్సన అనుమతిని పొందాల్సి ఉంటుంది. అన్ని వివరాలను పొందుపరిస్తే అవి ఆ ప్రాంత ఎస్ఆర్వోకు చేరుతుంది. అన్నీ పరిశీలించుకొని నిర్ధారణ చేసుకున్న తర్వాత అక్కడి నుంచి డీఎఫ్ వోకు చేరుతుంది. దరఖాస్తు, ఎస్ఆర్వో సిఫార్సు ఆధారంగా డీఎఫ్వో అనుమతులు జారీ చేస్తారు. ఇదంతా ఆన్ లైన్ ప్రక్రియ కావడంతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. కేవలం 24 గంటల వ్యవధిలో అనుమతులు జారీ అవుతాయి.

**అక్రమాలకు చెక్**

మన వ్యక్తిగత స్థలంలోనో, పంట పొలంలోనో టేకు చెట్లున్నాయి. వాటిని కొట్టి కర్రను వినియోగించు కోవాలనుకుంటే.. ఇది వరకు ఆటవీశాఖ కార్యా లయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. అదే సమయం లో అధికారులు, సిబ్బంది చేయి తడిపితేనో, లేక రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తేనో పనవుతుంది. లేకపోతే కాదనే భావన చాలామందిలో నెలకొంది. దీనికి నిదర్శనమే అన్నట్లుగా నిబంధనలు,ఇతరత్రా అంశాలను సాకుగా చూపి తిప్పించుకున్న ఘటనలూ ఏసీబీకి పట్టించిన ఘటనలు లేకపోలేదు. సామిల్ కలపతో తయారైన వస్తువులను, టింబర్ డిపోలో ఉన్న కర్రను కొనుగోలు చేసిన వినియోగదారులు వాటిని తమ ప్రాంతానికి తీసుకె ళ్లాలంటే అటవీ అధికారుల అనుమతి తప్పనిసరి, ఇదంతా మ్యానువల్ విధానంలో ఉండేది. కర్ర పరిమాణం, కర్రతో తయారుచేసిన వస్తువులు, ఎప్పుడు, ఎక్కడి నుంచి ఎక్కడకు తీసుకెళ్తారు, ఏ వాహనంలో తరలిస్తారు.. ఇలా అన్ని వివరాలను రాసి, ఎస్ఆర్ సంతకం తీసుకున్నాకే తరలించేందుకు అవకాశం ఉండేది. ఈ అనుమతి రాకపోతే వచ్చేవరకు ఎదురుచూడాల్సి వచ్చేది. అయితే.. కొందరు సామిల్ నిర్వాహకులు అధికారులను మచ్చిక చేసుకొని సదరు అనుమతిని దుర్వినియోగం చేశారన్న ఆరోపణలున్నాయి. ఒకటే పర్మి ట్ను నాలు గైదు చోట్లకు వినియోగించడం. తక్కువ వస్తువు లను చూపి ఎక్కువ తరలించడం.. ఇలా చేతివాటం ప్రదర్శించేవారన్న విమర్శలు కోకొల్లలు.

## ఆందోల్ మైసమ్మ దేవస్థానం హుండి లెక్కింపు



**చౌటుప్పల్, నవంబరు 21 (నినాదం న్యూస్):** మండలంలోని దండు మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థాన హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. 4 నెలల 20 రోజులకుగాను రూ. 14, 96,475 వచ్చింది. ఈకార్యక్రమం లో దేవాదాయ శాఖ పర్యవేక్షకులు కేఏడుకొండలు, సల్వాది మోహన్ బాబు కార్యనిర్వాణాధికారి ,సత్తిరెడ్డి జూనియర్ అసిస్టెంట్, అర్చకులు శివప్రసాద్ శర్మ, సేవా సమితి వారు , సిబ్బంది, మరియు భక్తులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరి ఫైర్ మిషన్ బహుకరణ




**కోదాడ(చిలుకూరు),నవంబర్ 21 (నినాదం న్యూస్):** చిలుకూరు మండలంలోని ఆచార్యగూడెం ప్రాథమిక పాఠశాలకు తాగునీటి సౌకర్యార్థం ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి నాగరాజు 18 వేల రూపాయల వాటర్ ప్యూరిఫైర్ మిషన్ గురువారం బహూకరించారు. ఈ సందర్భంగా మొలుగూరి నాగరాజు మాట్లాడుతూ అనేక అనారోగ్య సమస్యలకు త్రాగునీరే కారణం కావున పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనె ఉద్దేశంతో ప్యూరిఫైయర్ మిషను అందించినట్లుగా తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు ఉంటాయన్నారు. గతంలో ఇదే పాఠశాలకు 7000 రూపాయలు తో ఇంగ్లీష్ మీడియం బుక్స్ సైతం అందించినట్లుగా తెలిపాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కళ్ళు రామిరెడ్డి ,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మైలారి శెట్టి, నాగమణి ,వి బి కే కీత రత్నకుమారి, మాజీ సర్పంచ్ సారెడ్డి, వినోద వీరారెడ్డి దేవాలయ కమిటీ చైర్మన్ అంబటి సైదిరెడ్డి ,మహాదాత మైలారిశెట్టి ఎలమందయ్య, రిటైర్డ్ ట్రెజరీ ఆఫీసర్ పెద ఎలమందయ్యా, గట్టు వీరయ్య ,దుస్స వెంకట రామ నరసయ్య, పారెల్లి మహేష్ ,బొల్లెపల్లి చిన్న సైదులు, పిల్లుట్ల వెంకన్న, చింత రెడ్డి అనిత ,తదితరులు పాల్గొన్నార

## సీపీఐ బహిరంగ సభను
# జయప్రదం చేయాలి

**కోదాడ,నవంబర్ 21(నినాదం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100 సంవత్సరాలు అడిగిడుతున్న సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. గురువారం కోదాడలో పార్టీ కార్యాలయంలో బహిరంగ సభ కరపత్రాలు విడుద చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి ఎస్కే లతీఫ్, నాయకులు వెంకట నారాయణ ఉన్నారు.



# అక్రమ మద్యం పట్టివేత



**చౌటుప్పల్, నవంబరు 21 (నినాదం న్యూస్):** చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఒకరిని అదుపులోకి తీసుకొని మద్యం పట్టుకున్నట్లు ఎస్సై యాదగిరి తెలిపారు. మందోళ్లగూడెం గ్రామంలో అక్రమంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో నిందితుడు గొర్రె వెంకట్‌రెడ్డిని పట్టుకున్నారు. నింధితుడు ఆటోడ్రైవింగ్‌తోపాటుబెల్ట్‌షాప్ నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. చౌటుప్పల్‌లోని ల్కెసెన్స్ ఉన్న వైన్ షాపుల్లో బీర్లు, విస్కీ బాటిళ్లు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నేరం ఒప్పుకున్నాడు. నిందితుడి నుండి గ్రీన్ బీర్లు 650ఎంఎల్ 2, కింగ్ ఫిషర్ బీర్లు 650ఎంఎల్- 7, ఓసి90ఎంఎల్-11 ,ఐబీ 180ఎంఎల్ -2 స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని స్వాధీనం చేసుకున్న సొత్తును పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## సకాలంలో స్పందించిన 108 సిబ్బందిని
# అభినందించిన వైద్యులు, బంధువులు



**మంథని టౌన్ నవంబర్ 21 (నినాదం న్యూస్) :** యైటింక్ లైన్ కాలనీకి చెందిన జంబోజు ప్రమీల(45) అనే మహిళ గురువారం మంథని బస్టాండ్ లో ప్లాట్ ఫారంఎక్కేటప్పుడు అదుపుతప్పి కింద పడిపోవడంతో ఆమె యొక్క ఎడమ కాలు విరిగిపోయింది ఈ విషయం గమనించిన తన తోటి ప్రయాణికులు108 కిసమాచారం ఇవ్వగా మంథని 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వంశీధర్ రెడ్డి ,పైలట్ మల్లేష్ మంథని బస్టాండ్ కి చేరుకుని క్షతగాత్రురాలుకి పూర్వ ఆసుపత్రి చికిత్స అందిస్తూ గోదావరిఖనిలోని గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన 108 సిబ్బంది వంశీధర్ రెడ్డిని, పైలట్ మల్లేష్ ను గోదావరిఖని గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ మరియు ప్రమీల యొక్కబంధువులు అభినందించారు.

# కబడ్డీ పోటీలకు కె.ఆర్.ఆర్ . విద్యార్థిని ఎంపిక



**కోదాడ,నవంబర్ 21(నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్గొండ లో ఈనెల 19వ తేదీన నిర్వహించిన కబడ్డీ పోటీల్లో యాభైఏడు మంది విద్యార్థులు పాల్గొన్నగా, కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న జీ శ్రీజ కబడ్డీ జట్ల ఎంపికలో విజేతగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ చందా అప్పారావు గురువారం తెలిపారు.ఈ నెల 29 వ తేదీ నుండి డిసెంబర్ మూడవ తేదీ వరకు అలగప్ప విశ్వవిద్యాలయం పరిధిలో కరైకుడి ప్రాంతం తమిళనాడు రాష్ట్రం లో జరిగే సౌత్ జోనల్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో కళాశాల తరుపున జీ శ్రీజ పాల్గొంటున్నట్లు మన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీజ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కళాశాల తరుపున అనేక విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, సహాయా చార్యులు సైదిరెడ్డి, డా.ఎన్ నిర్మల కుమారి, లైబ్రేరియన్ యాకూబ్, కబడ్డీ శిక్షణ నిపుణులు తురక రమేశ్ తదితర భోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## విజ్ఞానదాయకం, వినోదాత్మకం గుర్తించేందుకే చెకుముకి



**నూతనకల్ నవంబర్ 22 (నినాదం న్యూస్):** పాఠశాల స్థాయిలో విద్యార్థుల ప్రతిభ గుర్తించేందుకే 8,9,10 తరగతుల పిల్లల సామర్థ్యం పెంచేందుకే చెకుముకి నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి రాములు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని గురువారం భౌతిక శాస్త్రం జిల్లా అధ్యక్షుడు రామలింగారెడ్డి ఆధ్వర్యంలో నూతన ఉన్నత పాఠశాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభను కనబరిచిన వివిధ పాఠశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలో పోటీ పరీక్షలో పాల్గొంటే భవిష్యత్తులో పోటీ పరీక్షలపై భయం ఉండదని ఉపాధ్యాయులు తెలిపారు.

## కోదాడ పట్టణ వాసికి గెజిటెడ్ ఆఫీసర్ కొలువు



**కోదాడ,నవంబర్ 21(నినాదం న్యూస్):** కోదాడ పట్టణానికి చెందిన షేకే షఫీ కి ఇటీవల ప్రకటించిన టీజీపీఎస్సీ జూనియర్ లెక్చరర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి 75 వా ర్యాంకు సాధించి గెజిటెడ్ ఆఫీసర్ కొలువు సాధించాడు. షేడ్ షఫి తండి షేక్ రఫీ తన 20 సంవత్సరాల క్రితం తన తండ్రిని కోల్పోయాడు. కుటుంబాన్ని పోసిస్తూ తన విద్యను కొనసాగించారు. షేక్ షఫీ ప్రస్తుతం నాగర్ కర్నూల్ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో గణిత విభాగం నందు లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తన తల్లి ప్రోత్సాహంతో చదువుకొని ఉన్నత ఉద్యోగం సాధించి పలువురుకు ఆదర్శంగా నిలిచారని బంధువులు మిత్రులు అభినందించారు.

# దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి






**చౌటుప్పల్, నవంబరు 21 (నినాదం న్యూస్):** దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని సీఐ మన్మథ కుమార్ కోరారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఎస్‌బిఐ, ఏపీజీవిబీ బ్యాంకు మేనేజర్, సిబ్బందితో సీఐ మన్మథ కుమార్ ఎస్సై లక్ష్మయ్యతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాంకులు, ఏటిఎంలలో జరుగు చోరిలపై అవగాహన కల్పించారు. బ్యాంకుల రక్షణకు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలు, సెక్యూరిటిగార్డ్, అలారమ్ తదితర అంశాలను బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిం చుకొని దొంగతనాలను నివారించుకోవచ్చునని అన్నారు. ఈసమావేశంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి చేస్తా

## - పాశం సంజయ్ బాబు



**చౌటుప్పల్ నవంబర్ 21(నినాదం న్యూస్ )**ముదిరాజ్ ల న్యాయమైన సమస్యలు పరిష్కరించి.. అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారంలోని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం భవనం వద్ద ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. భవనం వద్ద మత్స్యకారుల జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పాశం సంజయ్ బాబు ముదిరాజ్ మాట్లాడుతూ వెనుకబడిన ముదిరాజ్ జాతిని ముందుకు నడిపించడం కోసం యువతరాన్ని అభ్యుదయ మార్గంలోనికి తీసుకురావడం కోసం నిరంతరం పాటుపడతానన్నారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా తోడ్పాటునందిస్తానన్నారు. విద్య, ఉద్యోగం మనకు రావలసిన న్యాయపరమైన హక్కుల కోసం రాజ్యాధికార రిజర్వేషన్ల కోసం కృషి చేస్తానన్నారు. ముదిరాజులను బీసీ డీ నుంచి బిసి ఏ లోకి మార్చుటకు నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పాశం కృష్ణయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పాశం రఘుపతి ముదిరాజ్, మాజీ కార్యదర్శి పాశం శ్రీనివాస్ ముదిరాజ్, డైరెక్టర్లు పాశం లింగస్వామి ముదిరాజ్, పాశం యుగంధర్ ముదిరాజ్, పాశం శ్రీను ముదిరాజ్, పాశం జంగయ్య ముదిరాజ్, పాశం రాజు ముదిరాజ్, సభ్యులు పాశం అంజయ్య ముదిరాజ్, పాశం మహేష్ ముదిరాజ్, పాశం వెంకటేశం ముదిరాజ్, జనమోని శ్రీను ముదిరాజ్, మన్యం శంకర్ ముదిరాజ్, పాశం రాజేష్ ముదిరాజ్, పాశం నరసింహ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం

### -39 వ రోజు అన్నదానానికి తరలివచ్చిన అయ్యప్పలు



**కోదాడ( అనంతగిరి), నవంబర్ 21 (నినాదం న్యూస్):** తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజులపాటు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 39,వ రోజు దాతలుగా స్వర్గీయ కొండపల్లి రామానూజ రావు జ్ఞాపకార్థం వారి కుమారులు కొండపల్లి శ్రీవాత్సవ్ – లక్ష్మి దంపతులు, మరియు అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు – మంగమ్మ కుమార్తె, అల్లుడు లిమేకల రాజశ్రీ – ఆశిష్ పెండ్లి రోజు సందర్భంగా అన్న దాతలుగా వ్యవహరించారు. ఈ,కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లివాసు,పందిరి వీరయ్య,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,చాకిరాల నరసింహారావు, ఈదుల యాదగిరి, గాదం శ్రీను, ఓరుగంటి రమేష్ , తదితరులు,మరియు ఈరోజు సుమారుగ దీక్షా స్వాములు, భక్తులు సుమారుగా 280 మంది భక్తులు పాల్గొన్నారు...

## కోదాడలో ఇంటాక్ "వారసత్వ క్విజ్ "

**కోదాడ, నవంబర్ 21(నినాదం న్యూస్):** దేశ వ్యాప్తంగా న్యూఢిల్లీ కి చెందిన " ఇంటాక్ " సంస్థ పాఠశాల స్థాయి విద్యార్థులకు భారత దేశ చరిత్ర మరియు సంస్కృతి అంశాల మీద " వారసత్వ క్విజ్ " ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్విజ్ పోటీలను కోదాడ నందు నవంబర్ 23 శనివారం రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు కిట్స్ మహిళా కళాశాల సెమినార్ హల్ నందు నిర్వహించబడును. పాఠశాల విద్యార్థులు ఇద్దరు ఒక జట్టుగా పాల్గొనగలరు. పూర్తిగా ఆంగ్లంలో ఉంటుంది. విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ 86867 17646,87126 58966 నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.పాఠశాల స్థాయి లో విద్యార్థులకు భారతీయ సంస్కృతిని పరిచయం చేయడం కోసం నిర్వహిస్తున్నామన్నారు

## రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలి



**కోదాడ (అనంతగిరి), నవంబర్ 21(నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలో గల వాయిలసింగవరం గ్రామంలోని 6వ వార్డు ఫరిధిలో గల ప్రాథమిక పాఠశాలకు పరిధిలోని ప్రధాన రహదారి మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని గ్రామపంచాయితీ 6వ వార్డు మాజీ సభ్యురాలు కొల్లుస్వప్న సుబ్బారావు లు పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ పైపులు లీకై రోడ్డు దెబ్బతిని గ్రామస్తులు స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు పాదచారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# పశువులను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

**కోదాడ, నవంబర్ 21(నినాదం న్యూస్):** పశువులను అక్రమంగా రవాణా చేస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని కోదాడ ఇంచార్జ్ డీఎస్పీ మట్టయ్య, సీఐ రాములు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని మార్కెట్ యార్డ్లో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలన్నారు. దళారులను నమ్మి పశువులను విక్రయించవద్దన్నారు. దళారుల సమాచారం పోలీసులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ పెంటయ్య, సిబ్బంది ఉన్నారు.

# మేనిఫెస్టోలో హామీలన్నీ తక్షణం అమలు చేయాలి



**ఖమ్మం,నవంబర్ 21(నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్ ఖమ్మం కలెక్టరేట్ ముందు ప్రదర్శన, ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, డివిజన్ నాయకులు షేక్ ఖాసిం, వై ప్రకాష్ లు పాల్గొని మాట్లాడారు.లి తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ప్రజా వ్యతిరేకమైన విధానాలు కొనసాగిస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలు అనేక పోరాటాలు చేసిన ఫలితంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గారు అధికారాన్ని చేపట్టాడన్నారు. ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలతోపాటు ఏడవ గ్యారంటీగా ప్రజల ప్రజాస్వామిక హక్కులను పరిరక్షిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు రాష్ట్రంలో హక్కులను హరించి వేస్తున్నారన్నారు. ఎన్నికల వాగ్దానాల అమలులో భాగంగా రైతాంగానికి బ్యాంకులలో ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు మాఫీ చేయలేకపోయారన్నారు. రైతు భరోసా పథకాన్ని అటక ఎక్కించారన్నారు. రైతాంగాన్ని మాయమాటలతో మోసం చేసిన ప్రభుత్వాలు తమ మనుగడ కొనసాగించడం సాధ్యం కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తమ పెన్షన్ పెంచుతారని ఆశతో సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న పెంచకుండా ఏదో చేశామని సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. విజయోత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ఈనాటికీ ఒక్కరికీ అమలు చేయలేద న్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఒక కలగా మిగిలిపో యింది అన్నారు. ఆటో డ్రైవర్లకు నెలకు 1500 ఇస్తామని ఈనాటికి అమలు చేయలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న పోడు భూములన్నింటికీ పట్టాలిస్తామన్నారు కనీసం ఒక్క ఎకరాకు కూడా ఇవ్వలేకపోయారన్నారు. ధరణి పోర్టల్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతు కూలీలకు 12000 భరోసా ఇస్తామని ఎక్కడ అమలు చేయలేకపోయా రన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తానని ప్రకటించి కనీసం పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. వెంటనే ఆరు గ్యారంటీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నింటినీ అమలు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ సీనియర్ నాయకురాలు పరకాల లక్ష్మక్క, నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పాముల మోహన్‌రావు, షేక్ సుబహాన్, వై జానకి, కిషన్, సంగక్క, పొట్లపల్లి ప్రసాద్, ఖాసీం ఖాన్, చిర్రా కృష్ణయ్య, షికారు శ్రీను, రాసబంటి రమేష్, చల్లా ఉపేందర్, జి మస్తాన్, భాను పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి పేదవాడికి

# ప్రభుత్వ అండగా ఉంటుంది

- మంత్రి తుమ్మల తనయుడు యుగంధర్



**ఖమ్మం,నవంబర్ 21(నినాదం న్యూస్ ):** అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు యుగంధర్ అన్నారు. గురువారం ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండల కేంద్రంలో పది సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,ఆరు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తాతా రఘురాం,గుడిపూడి రామారావు, రెంటాల ప్రసాద్ మందా బుచ్చిబాబు,నంద్య నాయక్,బోడ ఉపేందర్ నాయక్ ,రెంటాల ప్రసాద్,పందుల ఉపేందర్, బాణోత్ కృష్ణ,విజయ్, జక్కుల రామయ్య బాణోత్ తావుర్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు యలనాటి కోటేశ్వరరావు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

- తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి.
- విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం హెడ్ మాస్టర్ ల బాధ్యత.
- కోడిగ్రుడ్ల కాంట్రాక్టర్ కు మెమో జారీచేసి తీసుకున్న చర్యలపై 15 రోజులలో నివేదిక సమర్పించాలి.
- జిల్లాలో ఫుడ్ సెక్యూరిటీ అధికారుల తనిఖీలు ముమ్మరం చేయాలి.
- ఆహార భద్రత చట్టం హక్కు భంగం కలిగితే జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేయాలి.
- ఆహార భద్రత చట్టం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఫుడ్ కమీషన్ సభ్యులు

# పౌష్టికాహారం ప్రతి పౌరుడి హక్కు





**ఖమ్మం,నవంబర్ 21(నినాదం న్యూస్ ):** దేశంలో ప్రతి పౌరుడు పౌష్టికాహారం స్వీకరించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఆహార భద్రత చట్టాన్ని మనందరం పక్కాగా అమలు చేయాల్సి ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి లు అన్నారు.గురువారం ఫుడ్ కమీషన్ సభ్యులు కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆహార భద్రత చట్టం అమలుపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో ఆహార భద్రత చట్టం అమలుకు తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు చేపట్టిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న న్యూట్రీ గార్డెన్ మొదలగు వివరాలను అధికారులు, కమీషన్ సభ్యులకు వివరించారు. విద్య, పౌర సరఫరాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఫుడ్ సెక్యూరిటీ, ఎస్సి అభివృద్ధి, గిరిజన, బీసీ, అల్ప సంఖ్య వర్గాల సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో నిర్వహించే కార్యక్రమాలను కమీషన్ సభ్యులకు వివరించారు. ఫుడ్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల శారీరక అభివృద్ధికి అవసరమైన పోషకాలను పరిగణలోకి తీసుకుంటూ నిపుణులు మధ్యాహ్న భోజనం మెనూ తయారు చేయడం జరిగిందని అన్నారు. శనివారం మెనూ ప్రకారం వెజిటబుల్ బిర్యాని రావడం లేదని, వారానికి రెండు కోడిగ్రుడ్లు మాత్రమే వస్తున్నాయని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిందని అన్నారు.పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల హెడ్ మాస్టర్ లపై ఉందని కమీషన్ సభ్యులు స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కులాల వారీగా అటెండెన్స్ స్వీకరణ గమనించామని, జిల్లా వ్యాప్తంగా ఏ పాఠశాలలో ఇటువంటి అంశాలు పునరావృతం కాకుండా చూడాలని కమీషన్ సభ్యులు ఆదేశించారు. ప్రస్తుత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని కమీషన్ సభ్యులు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పిల్లల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం అవసరమైన మేర ఉండే విధంగా చూడాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు తక్కువ సైజు కోడిగ్రుడ్ల సరఫరా చేసే కాంట్రాక్టులకు మెమో జారీ చేసి, తీసుకున్న చర్యలపై 15 రోజులలో నివేదిక సమర్పించాలని కమీషన్ సభ్యులు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణ మెరుగుపర్చాలని అన్నారు. చౌకధరల దుకాణాలు, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సరఫరా చేసే బియ్యం నాణ్యతతో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఐరీష్, థంబ్ సమస్యలు ఉన్నవారికి ఓ.టీ.పీ. ద్వారా బియ్యం సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ బాగుందని ప్రశంసించారు. కొణిజర్ల మండలం సీతాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణి స్త్రీలకు పాలు ఇంటికి ఇస్తున్నారని సమాచారం వచ్చిందని, వీటిని పరిశీలించాలని, ఇంటికి పాలు ఇవ్వవద్దని అన్నారు. అర్బన్ పరిధిలో పాల, మురుకుల సరఫరా ఇండెంట్ అనుగుణంగా లేదని, దీనిని సరి చేసుకొని నివేదిక అందించాలని కమీషన్ సభ్యులు ఆదేశించారు.



అంగన్వాడి కార్యకర్త, ఆశా వర్కర్లుసమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చూడా లన్నారు. ఖమ్మం జిల్లాలో జన్మించే పిల్లలు ఆరోగ్యంగా పుట్టడం చాలా సంతోషకరమని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లాలోని హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేటు హోటల్స్ లను ఫుడ్ సెక్యూరిటీ అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ నివేదికలు అందించాలన్నారు. ఫుడ్ సెక్యూరిటీ అధికారుల తనిఖీలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు పాత్రికేయులకు జిల్లా పౌరసంబంధాల అధికారి ద్వారా అందజేయాలని, ఫుడ్ పాయిజనింగ్ ఎక్కడ జరగకుండా చూడాలని కమీషన్ సభ్యులు సూచించారు. గిరిజన సంక్షేమ విద్యాలయా లను సంబంధిత అధికారి తనిఖీ చేసి నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందే విధంగా చర్యలు తీసుకుని నివేదిక సమర్పించాలని, విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి 15 రోజులలో రిపోర్ట్ అందజే యాలని సూచించారు. ప్రతి విద్యా సంస్థలో ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారిక లెక్కల ప్రకారం దేశంలో 56% ప్రజలు రక్తహీనతతో బాధపడుతున్నారని, దీనిపై వివిధ సంఘాలు పోరాటం చేయడంతో పార్లమెంట్ కమిటీ ఏర్పాటు చేసి అధ్యయ నం అనంతరం ఆహార భద్రత చట్టాన్ని రూపొందిం చిందని అన్నారు. ప్రతి పౌరుడికి పౌష్టికాహారం హక్కుగా రాజ్యాంగపరంగా అందిస్తూ ఆహార భద్రత చట్టం కల్పించిందని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. ఆహారంతో పాటు వైద్య సదుపాయాలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ఏర్పాటు ఆహార భద్రత చట్టం ద్వారా వచ్చాయని తెలిపారు.

పిల్లల బరువు, ఎత్తు పరిశీలన, పిల్లలకు బాలామృతం సరఫరా, పాఠశాలలో మధ్యాహ్న భోజనం హక్కుగా ఉందని అన్నారు.ఆహార భద్రత చట్టం భంగం కలిగితే లబ్దిదారులు ఫిర్యాదు చేస్తే 25 శాతం ఫైన్ తో చెల్లించాల్సి ఉంటుంది, హక్కుల భగ్నం కలిగితే జిల్లా స్థాయిలో పి.డి., డి.ఆర్.డి.ఓకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆహార భద్రత చట్టంపై విరివిగా ప్రచారం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, టి.జి.సి.ఎస్.సి. జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, మండల విద్యా శాఖాధికారులు, రేషన్ డీలర్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది

- పోలీసులు తాగుడుకు దూరంగా ఉండండి
- లంచాలకు మరిగితే అంతే సంగతులు
- ఎప్పుడూ ఫిట్‌గా ఉండేలా చూసుకోవాలి
- పోలీసులకు కీలక సూచనలు చేసిన కమిషనర్ సివి ఆనంద్



**హైదరాబాద్,నవంబర్21(నినాదం):** పోలీసులు తాగుడుకు దూరంగా ఉండాలని సీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. యువ పోలీసులు ఫిజికల్ ఫిట్‌నెస్‌గా ఉండాలని.. దేనికి ఏ వ్యసనానికి కూడా లొంగకూడదని.. బానిస కాకూడదని తెలిపారు. 'నా 33 ఏళ్ల పోలీస్ సర్వీస్‌లో 75 కేజీల మధ్యలో ఉన్నాను. నేను చాలా ఫిట్‌గా ఉన్నాను. 30 ఏళ్ల క్రితం నా ఐపీఎస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో వేసుకున్న పోలీస్ డ్రెస్ ఇప్పుడు కూడా వేసుకోగలను. విరీరు శిక్షణ పొందిన పేట్లబురుజు ఆర్మ్ రిజర్వ్ ఇన్చార్జ్ డీసీపీ దక్షిణామూర్తిని చూడండి ఎంత ఫిట్‌గా ఉన్నారో. ఫిట్‌గా ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోండి అని సూచించారు.. పోలీసుల జీతాల విషయంలో ప్రభుత్వం ఎక్కువగా పెంచదు. పోలీసులు అవినీతికి పాల్పడకూడదు. ఐపీఎస్ లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే. పోలీస్ శాఖలో మెల్లమెల్లగా జీతాలు పెరుగుతూనే ఉంటాయి. పోలీస్ ఉద్యోగం అంటే టెస్ట్ క్రికెట్ మ్యాచ్ లాంటిది. ఒక పరిస్థితిలో నేను కూడా రాజీనామా చేసి వెళ్లలనుకున్నా. శిక్షణ తీసుకున్నవారు విరీ సేవల ద్వారా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురండి' అంటూ సీపీ ఆనంద్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8,047 మంది పోలీస్ కానిస్టేబుల్స్ శిక్షణ పొందారని.. ఇందులో 4,100 సివిల్, 3,685 మంది ఏఆర్ 2,028 కమ్యూనికేషన్స్, 18 మంది పోలీస్ ట్రాన్స్ పోర్ట్ ఉన్నారని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం విరీడియోతో మాట్లాడుతూ.. ఇందులో నుంచి హైదరాబాద్ పోలీస్ శాఖకు 1,128 మందిని ట్రైనింగ్ కోసం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పుడు 747 మంది దీక్షత్ పాసింగ్ అవుట్ పరేడ్ చేశారన్నారు. 3,081 మంది మహిళల కానిస్టేబుల్స్ పోలీస్ శిక్షణ పొందారన్నారు. 1992లో తాను ఐపీఎస్ శిక్షణ పొందాను పాసింగ్ అవుట్ పరేడ్ జరిగింది. అప్పుడు 80 మంది ట్రైనీ ఐపీఎస్‌లు పాల్గొన్నాం. వర్షం పడుతున్నా పరేడ్ పూర్తి చేశాం' అంటూ ఆనాటి విషయాలను గుర్తుచేశారు సీపీ. శిక్షణ పొంది పోలీస్ శాఖలో 35 ఏళ్లు గడపబోతున్నారని... శిక్షణ పొందిన వారు అకుంఠిత దీక్షతో పని చేయాలని సూచించారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయత చూపాలన్నారు. పోలీసులు నిజాయితీగా, న్యాయంగా పనిచేయాలని తెలిపారు. ప్రజల మాన, ప్రాణాలు కాపాడడంలో కర్తవ్యం నెరవేర్చాలని స్పష్టం చేశారు. పోలీస్ డ్యూటీ అంటే ఒత్తిడితో కూడుకున్నదని ఆయన తెలిపారు. అలాగే పోలీసులకు సీపీ ముఖ్య సూచన చేశారు. కాగా.. తెలంగాణా పోలీస్ అకాడవిరీలో కానిస్టేబుల్స్ నాలుగవ పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీజీపీ జితేందర్, పోలీసులు ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఆర్, సివిల్, ఎస్‌ఏఆర్‌సీపీఎల్, ఐటీ, సీఏఎస్‌పీటీఓ విభాగాలకు చెందిన 8,047 మంది స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ విజయవంతమైంది. ఫిబ్రవరి21, 2024లో స్టైపెండరీ ట్రైనీ కానిస్టేబుల్స్ శిక్షణ మొదలైంది. రాష్ట్రంలో మొత్తం 19 ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ జరిగింది. కానిస్టేబుల్ శిక్షణ పొందిన వారిలో 5709 పురుషులు, 2338 మహిళ అభ్యర్థులు ఉన్నారు. ట్రైనీ కానిస్టేబుల్స్‌కు సమగ్రంగా అన్ని అంశాలపై శిక్షణ పూర్తి అయ్యింది. సివిల్, క్రిమినల్, సైబర్ కేసులు, ఎన్‌డీపీఎస్ యాక్ట్, క్రైమ్, సెల్ఫ్ డిఫెన్స్ ఇలా చాలా అంశాలపై ట్రైనింగ్ జరిగింది. కానిస్టేబుల్స్‌లో గ్రాడ్యుయేషన్ 5470 , పోస్ట్ గ్రాడ్యుయేషన్ 1361 చదివిన వారు ఉన్నారు. ఇందులో టెక్నికల్1755, నాన్ టెక్నికల్ 5505, లా పూర్తి చేసుకున్న వారు 15 మంది ఉన్నారు. నేడు పాసింగ్ ఔట్ పరేడ్ తరువాత తెలంగాణ పౌరుల సేవలో 8,047 మంది కానిస్టేబుల్స్ పాల్గొననున్నారు.

## వైద్య విద్యార్థులకు తీరని నష్టం

**వైకాపా ప్రభుత్వ తీరుపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్**

**అమరావతి,నవంబర్21(నినాదం):** వైద్య విద్య చదవాలనుకునే పేద పిల్లల కలను వైకాపా ప్రభుత్వం ఛిద్రం చేసిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. కేంద్రం అందించిన సాయాన్ని కూడా సరిగా ఉపయోగించుకోలేదని మండిపడ్డారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన మెడికల్ కళాశాలల నిర్మాణంపై వైకాపా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించింది దని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. మండలిలో వైకాపా సభ్యుల ప్రశ్నలకు ఆయన దీటుగా సమాధానం చెప్పారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో పెద్దు వేసి పాఠాలు చెప్పాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. మెడికల్ కళాశాలల్లో బోధనా సిబ్బంది నియామకానికి గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన రూ.198 కోట్లు నిధులనూ గత ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.8400 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా.. రూ.1400 కోట్లు ఖర్చు పెట్టారని చెప్పారు. మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్ ఫైనాన్స్ స్కీమ్‌ను తెచ్చిందే వైకాపా ప్రభుత్వమని విమర్శించారు. స్కీమ్ తెచ్చిన వారే ఈరోజు ప్రశ్నిస్తున్నారని వైకాపా సభ్యులపై మండిపడ్డారు.

## ఎన్నికల హావిరీలను విస్మరించిన రేవంత్

**లగచర్ల ఘటనపై సిపిఎం విమర్శలు**

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ పునరుద్ధరించడమే నా 7వ గ్యారంటీ అని రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పాడు. నేడు అధికారం చేపట్టాక మాట మార్చాడని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం తమ్మినేని ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా లగచర్లలో వామపక్ష నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అధికారం చేపట్టాక ప్రగతి భవన్ ముందున్న గేట్లు కూల్చి వేశాడు. అదొక్కటి తప్పా ఆయన చేసే పనులన్నీ అప్రజాస్వామ్యకంగానే నడుస్తున్నాయన్నారు. హైడ్రా కూల్చి వేతలు, మూసీ పరీవాహక ప్రాంతం, గ్రూప్ వన్ ఎగ్జామ్, దామగుండం ఇలా ప్రతి పనిని ఏకపక్షంగా చేశారని మండిపడ్డారు. లగుచర్లలో ఫార్మా సిటీ పేరుతో గిరిజనుల భూములు లాక్కోవడం అన్యాయమన్నారు. గతంలోనే ఫార్మా సిటీ కోసం 13 వేల ఎకరాలు సేకరించారు. దానిపై రేవంత్ రెడ్డి వైఖరేంటో చెప్పాలన్నారు. ఇప్పుడు మళ్లీ లగుచర్లలో 13 వందల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి పాలన అప్రజాస్వామికంగా కొనసాగుతుందని విమర్శించారు.

## తెలంగాణ ఉద్యమంలో దీక్షా దివస్ కీలకం

**29న రాష్ట్రవ్యాప్తంగా దీక్షాదివస్ నిర్వహణ**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి**

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):** తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్ష దివాస్ నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో దీక్ష దివాస్‌ను ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో జరిగే దీక్షా దివాస్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొననున్నారు. 2009, నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి స్వరాష్ట్ర సాధనకు బలమైన పునాదులు వేసిందని కేటీఆర్ తెలిపారు. దీక్షకు వెళ్లే ముందు తెలంగాణ వచ్చుడో ? కేసీఆర్ సచ్చుడో అనే తెగింపుతో చేపట్టిన ఈ దీక్ష సబ్బండవర్గాల తెలంగాణ ప్రజలను ఏకం చేసిందని పేర్కొన్నారు. ఈ దీక్ష యావత్ భారత దేశ రాజకీయ వ్యవస్థను కదిలించి, చరిత్రలో తొలిసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్వయంగా ప్రకటన చేసేలా చేసి దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

## రంగుమారుతున్న తుంగభద్ర నీరు

**కాలుష్యంపై ప్రజలు,రైతుల ఆందోళన**

**బెంగళూరు,నవంబర్21(నినాదం):** ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల జీవనాడి అయిన తుంగభద్ర జలాశయంలో నీరు రోజురోజుకు రంగుమారుతోంది. కలుషిత నీటి వల్ల ఎక్కడ అనారోగ్యానికి గురవుతామోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతు న్నారు. ఖరీఫ్‌లో అల్పపీడనం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఈ కలుషిత నీటి వల్ల రబీ పంటలో కూడా దెబ్బతింటాయేమోనని ఆందోళన చెందుతున్నారు. కొప్పాళ, విజయనగర, బళ్లారి, రాయచూరు జిల్లాలకు కూడా ఈ జలాశయం నుంచి తాగునీరు అందుతుంది. రైతు సంఘ నాయకులు సింధిగేరి గోవిందప్ప మాట్లాడుతూ జలాశయానికి పైభాగంలో ఉండే హరప్పనహళ్లి, హగరి బొమ్మనహళ్లి, తదితర ప్రాంతాల్లోని కర్మాగారా లు వ్యర్థ పదార్థాలను జలాశయంలోకి వదులుతుండటం వల్ల నీరు కలుషితమై పచ్చరంగులోకి మారుతున్నాయన్నారు. దీని వల్ల ఇటు రైతులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. అలాగే వేసవి సమయంలో కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి జలాశయంలో నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు. లేకపోతే జలాశయం ఎదుటనే నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## అద్దె బకాయిలు చెల్లించని మాజీ ఎమ్మెల్యే

**నోటీసులు ఇచ్చిన స్పందించని ఆశన్నగారి జీవన్ రెడ్డి**

**మరోమారు బకాయిల కోసం ఫైనాన్స్ కంపెనీ నోటీసులు**



**నిజామాబాద్,నవంబర్21(నినాదం):** బీఆర్ఎస్‌కు చెందిన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మాల్‌కి ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులుమరోమారు షాక్ ఇచ్చారు. జీవన్‌రెడ్డి మాల్‌కు మరోసారి ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. ఆర్మూర్ ఆర్టీసీ డిపో స్థలంలో నిర్మించిన వ్యాపార సముదాయం.. బకాయిలు చెల్లించకపోవడంతో ఫైనాన్స్ కార్పొరేషన్ నోటీసులు ఇచ్చింది. రూ.45.46 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నోటీసులో పేర్కొంది. గతంలో జీవన్‌రెడ్డికి ఆర్టీసీ, విద్యుత్ అధికారులు షాక్ ఇచ్చారు. ఆర్మూర్‌లోని ఆర్టీసీ స్థలాన్ని అద్దెకు తీసుకుని ఆ స్థలంలో షాపింగ్ మాల్‌ని జీవన్‌రెడ్డి నిర్మించాడు. అయితే షాపింగ్ మాల్ అద్దెని గత కొంత కాలంగా కట్టకుండా ఎగ్గొడుతున్నాడు. సుమారుగా రూ.7.50 కోట్ల బకాయిలు చెల్లించకుండా ఆర్టీసీ అధికారులను బెదిరిస్తూ వస్తున్నాడు. అలాగే తన షాపింగ్ మాల్‌కి విద్యుత్ బిల్లులు కూడా చెల్లించడం లేదు. ఇన్నిరోజులుగా అధికార బలంతో జీవన్‌రెడ్డి బకాయిలు అడగడానికి వచ్చిన అధికారులపై చెలరేగిపోయాడు. ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోవడంతో ఆర్టీసీ , విద్యుత్ అధికారులు రంగంలోకి దిగి జీవన్‌రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి షాపింగ్ మాల్‌కి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. షాపింగ్ మాల్‌కి బకాయి ఉన్న నగదును వెంటనే చెల్లించాలని లేకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆర్టీసీ, విద్యుత్ అధికారులు హెచ్చరించారు.బకాయిలు చెల్లించని నేపథ్యంలో ఆర్మూర్‌లోని జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మాల్‌కు గతంలో అధికారులు నోటీసులు అతికించి.. తాళం వేశారు. ఒప్పందం ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ బాధ్యులు అ÷%-%దదె చెల్లించకపోవడంతో హైకోర్టు ఆదేశాల మేరకు జీవన్‌రెడ్డి మాల్‌ను స్వాధీనం చేసుకుంటున్నట్లు మైక్‌లో ప్రకటించారు. మాల్‌లో ఉన్న షాపుల యజమానులు సహకరించాలని కోరారు. 2013 జూన్1న బీఆర్ఎస్ ప్రభుత్వం.. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బస్టాండ్ సవిరీపంలో 7,059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ కింద 33 ఏళ్లకు లీజుకు ఇచ్చింది. అయితే, 2017లో ఆ స్థలాన్ని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితరెడ్డి టేకోవర్ చేసుకొని జీవన్‌రెడ్డి మాల్, మల్టీప్లెక్స్‌ను నిర్మించారు.

## రాష్ట్రపతి పర్యటన .. నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్,నవంబర్21(నినాదం):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండురోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్నారు. హైదరాబాద్‌లో జరిగే పలు కార్యక్రమాలకు ఆమె హాజరవనున్నారు. ఈ క్రమంలో నగర పరిధిలో రెండురోజులు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని హైదరాబాద్ పోలీసులు తెలిపారు. పంజాగుట్ట జంక్షన్, గ్రీన్‌ల్యాండ్ జంక్షన్, బేగంపేట్ ఫ్లై ఓవర్, శ్యామలాల్ బిల్డింగ్, పీపీఎన్‌టీఫ్లై ఓవర్, హెచ్‌పీఎస్ అవుట్‌గేట్, ఎయిర్‌పోర్టు వై జంక్షన్, మోనప్ప జంక్షన్, యశోద హాస్పిటల్, క్షత్రియ హోటల్, మెట్రో రెసిడెన్సీ, పీవీ విగ్రహం, రాజ్ భవన్ రోడ్, ఖైరతాబాద్ ÷÷%-%లఓల్గ÷వర్, నె÷%-%లకెస్ రోడ్డు, తెలుగు తల్లి జంక్షన్‌తో పాటు ÷÷%-%లఓల్ల÷వర్‌పై ఆంక్షలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే, ఎన్టీఆర్ మార్గ్, కట్టమైసమ్మ, ఇక్బాల్ మినార్, ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం జంక్షన్, అశోక్‌నగర్ జంక్షన్, ఎన్టీఆర్ స్టేడియం ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు మాదాపూర్, రాయదుర్గం, కొత్తగూడ, గచ్చిబౌలి, కొండాపూర్ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని చెప్పారు. ఈ క్రమంలో వాహనదారులు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు.

# రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

## గుంట భూమిని కబ్జా చేసినట్లు రుజువు చేయగలవా

## కబ్జాల చరిత్ర వీరిదే అంటూ హరీష్ రావు ఘాటు విమర్శలు





**సంగారెడ్డి,నవంబర్21(నినాదం):** బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు సీఎం రేవంత్ రెడ్డితెరలేపుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. భూ కబ్జాలకు పాల్పడుతున్నాడని సీఎం చేసిన తప్పుడు ఆరోపణలపై ఘాటుగా స్పందించారు.గురువారం అందోల్ మండలం మాసాన్‌పల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంగనాయక సాగర్ దగ్గర ఇరిగేషన్ భూములను కబ్జా చేశానని నాపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేశాడు.పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది అన్నట్లు కబ్జాలు చేసే చరిత్ర నీదని ధ్వజమెత్తారు. రైతుల పట్టా భూములను ధరణి ద్వారా13 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు వివరించారు. ఒక గుంట కానీ, ఒక ఎకరా కానీ ఇరిగేషన్ భూమి కానీ, ప్రభుత్వ భూమి కానీ తీసుకున్నట్టు నా చరిత్రలో లేదని స్పష్టం చేశారు. ఏ భూమిని అయితే నేను రిజిస్ట్రేషన్ చేసుకున్నానో ఆ భూమిలోనే ఉన్నాను.నువ్వు ఎప్పుడు వస్తావో



చెప్పు రేవంత్ రెడ్డి.. నీ సమక్షంలోనే సర్వే చేద్దాం. నువ్వు ఎన్ని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసినా భయపడేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతుల పక్షాన నిన్ను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి రైతులకు తొమ్మిది హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. ఇందులో ఏ ఒక్క హామీనైనా నెరవేర్చగలిగాడా అని ప్రశ్నించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్ల కొనుగోళ్లలో సైతం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో, పెట్టుబడి సాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మరోపక్క సివిల్ సప్లై కమిషనర్ 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంటామని ప్రకటించారు. దీని ఆంతర్యమేమిటని నిలదీశారు. మధ్యలో 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కడికి పోయిందో చెప్పాలన్నారు. రైతులు పండిరచిన ధాన్యంలో సగం దళారుల పాలయింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..దళిత, గిరిజన, అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతున్నది. కంపెనీ నిర్మాణాల కోసం ఆ భూములను తన ఆప్తులకు కట్టబెట్టే ప్రయత్నం సీఎం చేస్తున్నాడు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు.

### విశాఖ కాలుష్యంపై

# మండలిలో ఆందోళన

**కాలుష్య నివారణకు చర్యలు చేపడతాం**

**సభ్యులకు హామీ ఇచ్చిన డిప్యూటీ సిఎం పవన్**



**అమరావతి,నవంబర్21(నినాదం):** విశాఖపట్నంలో కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శాసన మండలి సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. విశాఖ కాలుష్య నివారణకు, పరిశ్రమల నిర్వాహకులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడిరచారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కాలుష్య నివారణ చేపడతాం. పలాస జీడిపప్పు తొక్క కాల్చడం ద్వారా కూడా పెద్ద ఎత్తున కాలుష్యం వెలువ డేది.. కానీ, ఇప్పుడు ఆ జీడిపప్పు తొక్క ద్వారా ఆయిల్ సేకరించి ఆదాయం సమకూర్చుతున్నామని ఆయన పేర్కొన్నారు. పరిశ్రమలలో కాలుష్యానికి కారణమయ్యే బొగ్గు వాడకాన్ని కూడా తగ్గిస్తున్నామని పవన్ కల్యాణ్ తెలిపారు.అయితే, కొన్ని దశాబ్దాలుగా పరిశ్రమల అభివృద్ధితో విశాఖలో కాలుష్యం పెరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా, విశాఖను కాలుష్యానికి దూరంగా ఉంచేలా ప్రయత్నిస్తాం అని అన్నారు. గత ప్రభుత్వం కాలుష్య నివారణకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అయితే, తమ ప్రభుత్వం గాలిలో నాణ్యతను పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని వెల్లడిరచారు. కాలుష్యం ఏ అభివృద్ధికి అయినా ఆటంకం కలిగిస్తోంది. కాలుష్యం లేని అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# మహిళల భద్రతకు కఠిన చర్యలు

- **భూకబ్జా చేస్తే ఊచలు లెక్కించాల్సిందే**
- **తప్పు చేసిన వారిని ఎవ్వరినీ వదలబోం**
- **ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్,పోలీసు వ్యవస్థ బలోపేతం**
- **వైకాపా హయాంలో చట్టాల దుర్వినియోగం**
- **అసెంబ్లీ సిఎం చంద్రబాబు వెల్లడి**




**అమరావతి,నవంబర్21(నినాదం):** భవిష్యత్తులో ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశమంతా అధ్యయనం చేసి మహిళల భద్రతకు చట్టాలు చేశామన్నారు. గురువారం శాసనసభలో సీఎం మాట్లాడుతూ.. నేరస్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తేలా లా అండ్ ఆర్డర్ ఉంటుందని స్పష్టం చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పీడీ యాక్ట్‌తో పాటు పోలీసు వ్యవస్థ బలోపేతం, మహిళా భద్రత గురించి ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తప్పు చేసిన వారిని వదలబోమని హెచ్చరించారు. గత సర్కారు రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టంతో మోసాలు, అక్రమాలకు తెరదీశారని ఆరోపించారు. ఈ నల్ల చట్టాన్ని కాల్చి ప్రజల్లో చైతన్యం కల్పించామన్నారు. ఈ యాక్ట్‌లో జ్యుడీషియరీ పవర్ అంతా తీసేశారని తెలిపారు. సివిల్ జడ్జిల అధికారాలను రెవెన్యూ అధికారులకు ఇచ్చారని.. ఎవరినైనా ల్యాండ్ టైట్లింగ్ ఆఫీసర్లుగా పెట్టుకునేలా చట్టాన్ని తెచ్చారని పేర్కొన్నారు. నోటీసు ఇవ్వకుండా భూ యజమాని పేరు మార్చేలా చట్టం తీసుకొచ్చారని.. కింది స్థాయి కోర్టుల్లో ఫిర్యాదులకు తావు లేకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లే పరిస్థితి కల్పించారని సీరియస్ అయ్యారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. గ్రామాలు, పట్టణాలు సహా ఎక్కడైనా సరే భూమి కబ్జా చేస్తే ఈ చట్టం వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. కొత్త చట్టం ప్రకారం భూ కబ్జా చేసినా, కబ్జాకు ప్రయత్నించినా, బెదిరించినా శిక్షకు గురవుతారని హెచ్చరించారు. ఎవరైనా కేసు పెడితే భూ కబ్జాదారుడే నిరూపణ చేసుకోవాలని స్పష్టం చేశారు. భూ కబ్జా చేస్తే 10 నుంచి 14 ఏళ్లు జైలు శిక్ష విధించేలా చట్టం తెచ్చామని అన్నారు. భూకబ్జా కేసుల విచారణ కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పెడుతున్నామన్నారు చంద్రబాబు. ఎక్కడికక్కడ ప్రత్యేక కోర్టులు పెట్టి 6 నెలల్లో విచారణ పూర్తి చేసి కబ్జాదారులపై శిక్ష విధించేలా చట్టం తీసుకొచ్చామని వివరించారు. పోలీసు వ్యవస్థ గురించి కూడా ముఖ్యమంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొంతమంది సీనియర్ అధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థకు మచ్చ తెచ్చారని మండిపడ్డారు. ఇలాంటి వారిని సస్పెండ్ చేశామని చెప్పుకొచ్చారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఎవ్వరినీ ప్రభుత్వం ఉపేక్షించదని వార్నింగ్ ఇచ్చారు. 'తల్లిని, చెల్లిని దూషించినా గత సీఎం పట్టించుకోలేదు. షర్మిలపై వర్రా రవీందర్‌రెడ్డి చేసిన పోస్టులు నా నోటితో నేను చెప్పలేను. అసెంబ్లీలో ఉచ్చరించడానికి కూడా వీల్లేని విధంగా పోస్టులు పెట్టారు. వర్రా రవీందర్‌రెడ్డి పేరుతో వేరేవాళ్లు పోస్టులు పెట్టారని జగన్ అంటున్నారు. జగన్ ఇంకా అతన్ని ఎందుకు వెనకేసుకొస్తున్నారు. అవినాష్‌రెడ్డిపై కూడా కేసు పెట్టాలని షర్మిల చెబుతున్నారు. డిప్యూటీ సీఎం, హెూం మంత్రిపై కూడా అసభ్య పోస్టులు పెట్టారు. ఆడబిడ్డలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టిస్తున్నారు. గత ప్రభుత్వం ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. అందులో వైకాపా వాళ్లనే ఉద్యోగులుగా నియమించారు. వారిచేత అసభ్యంగా పోస్టులు పెట్టించారు. గత ఐదేళ్లలో దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలోనే. గతంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే.. తెదేపా కార్యాలయంపై దాడి చేశారు. గతంలో గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా.. దాని వెనుక గంజాయి బ్యాచ్ ఉంటుంది. గతంలో నాసిరకం మద్యం విక్రయించడం వల్ల గంజాయికి అలవాటుపడ్డారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లోకి కూడా గంజాయి, డ్రగ్స్ చేరాయి. అన్ని వ్యవస్థలను కంట్రోలు చేస్తాం కానీ, గంజాయి కట్టడి చేసేందుకు సమయం పడుతుందని ఎన్నికల ముందే చెప్పాను' అని చంద్రబాబు అన్నారు.'ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా.. రాజ్యాంగ విరుద్ధంగా ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చారు. సివిల్ జడ్జి అధికారాలన్నీ రెవెన్యూ ఉద్యోగులకు ఇచ్చారు. సీఎం అయ్యాక తొలి సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే పెట్టాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లను చట్టం ముందు దోషులుగా నిలబెడతాం. ఇష్టానుసారం చేయాలనుకుంటే వీరి ఆటలు సాగవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం స్పష్టం చేశారు. పోలీసులు ప్రజాహితం కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారు. పోలీసు వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 6,100 మంది పోలీసు కానిస్టేబుళ్లను నియామకం చేస్తామన్నారు. పోలీసు ఫోర్స్ ఆధునికీకరణ కోసం రూ.61 కోట్లను రిలీజ్ చేశామన్నారు. రూ.99 కోట్లు కేంద్రం నుంచి తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. గతంలో సీఎం టూర్లకు ప్రైవేటు వాహనాలను బలవంతంగా కబ్జా చేసి అప్రతిష్ట తెచ్చారని దుయ్యబట్టారు చంద్రబాబు. తమ సర్కారు పోలీసులకు 2,812 కొత్త వాహనాల కోసం రూ.280 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. పోలీసు సంక్షేమం కోసం రూ.20 కోట్లను విడుదల చేశామన్నారు. పోలీసు అమరవీరులను స్మరించుకునేందుకు రాజధానిలో 5 ఎకరాల భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేసి పటిష్టపరుస్తామని వివరించారు చంద్రబాబు. ఎంతటి వారైనా సరే తప్పు చేయాలంటే భయపడేలా పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు.

## మౌలిక వసతుల కల్పనకు కృషి

**కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**



**అల్వాల్, నవంబర్ 21 (నినాదం న్యూస్):** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరా నెహ్రూ నగర్ కాలనీలలో సుమారు 66 గల్లీలకు సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన మెట్ల ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి. ఆధునికీకరణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రేటర్ లోనే అతిపెద్ద మురికివాడైన ఇందిరా నెహ్రూ నగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు శక్తివంతురాలు లేకుండా కృషి చేస్తారని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్ స్థానిక మహిళ నాయకులు కార్యకర్తలు బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు

## లగచర్ల ఘటనలో పోలీసులు కోర్టు ధిక్కరణ

**హైకోర్టులో పిటిషన్ వేసిన పట్నం నరేందర్ రెడ్డి భార్య**



**హైదరాబాద్,నవంబర్21(నినాదం):** లగచర్ల ఘటనలో పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖల్కెంది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా తన భర్త పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు జరిగిందని పట్నం శృతి హైకోర్టులో పిటిషన్ ధాఖలు చేశారు. పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఒక వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలు పాటించలేదని పిటిషనర్ పేర్కొన్నారు. డీ.కే బసు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పిటిషన్‌లో శృతి పేర్కొన్నారు. ప్రతివాదులుగా ఐజీ వి.సత్యనారాయణ, వికారాబాద్ ఎస్పీ కె. నారాయణరెడ్డి, బొమ్మరాస్పేట ఇన్స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ పిటిషనర్ చేర్చారు. ప్రతివాదులుగా ఉన్న పోలీసులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలంటూ పట్నం శృతి కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించే అవకాశం కనిపిస్తోంది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ దాడిలో పాల్గొన్న నిందితుల్లో ఒకరు.. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్‌రెడ్డితో ఎక్కువసార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ కేసులో మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం చర్లపల్లి జైల్లో నరేందర్ రెడ్డి ఉన్నారు.

## చట్టాలకు లోబడే నడుచుకుంటాం..

**ఆరోపణలపై అదానీ గ్రూప్ వివరణ**

న్యూఢల్లీ,నవంబర్21(నినాదం): సోలార్ పవర్ కాంట్రాక్టుల కోసం లంచం ఇవ్వడానికి చూశారంటూ అమెరికా ప్రాసిక్యూటర్స్ చేసిన ఆరోపణలను అదానీ గ్రూప్స్ ఖండించింది. ఆ ఆరోపణలు నిరాధారమైనవని అభిప్రాయపడిరది. చట్టాలకు లోబడే తమ గ్రూప్ నడుచుకుంటుందని పేర్కొంది. న్యాయపరంగా ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రకటించింది. దోషులుగా తేలే వరకు నిర్దోషులుగానే భావించాల్సి ఉంటుందని పేర్కొంది. పాలనా వ్యవహారాల్లో, పారదర్శకత విషయంలో అదానీ గ్రూప్స్ ఎప్పుడూ అత్యున్నత ప్రమాణాలను పాటిస్తోందని తెలిపారు.తాము కార్యకలాపాలు నిర్వహించే ప్రతిచోటా దీనిని పాటిస్తామని పేర్కొన్నారు.

# పేదలకు అందని ఉచిత రేషన్..

## విస్తుపోయే నిజాలు వెల్లడి



**న్యూఢల్లీ,నవంబర్21(నినాదం):** భారతదేశంలో ఉచిత రేషన్ పథకాన్ని ప్రారంభించినా అది పేదలకు అందడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ లక్ష్యం నెరవేరడం లేదని తెలుస్తోంది. దీని ఉద్దేశ్యం తిండి లేని పేదలకు ష్టటెడన్నం పెట్టడం. ఈ పథకం కింద ప్రభుత్వం పేదలకు ఉచితంగా రేషన్ అందజేస్తుంది. అయితే ఈ రేషన్ నిజంగా పేదలకు అందుతున్నాయా లేక మరెక్కడ్కెనా వినియోగిస్తున్నారా అనే ప్రశ్న తలెత్తుతోంది. దీని వల్ల దేశం దాదాపు రూ.69,000 కోట్ల నష్టాన్ని చవిచూస్తోంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ నివేదికలో ఈ దావా పడిరది. ప్రతి సంవత్సరం రూ. 69,000 కోట్ల విలువైన రేషన్ దేశం నుండి పోతుంది. దీని వలన దేశానికి భారీ నష్టం జరుగుతుంది. ప్రభుత్వ సహాయంపై ఆధారపడిన 81 కోట్ల మంది నిరుపేదలకు ఈ రేషన్ వస్తుంది. సుమారు 2 కోట్ల టన్నుల బియ్యం, గోధుమలు బహిరంగ మార్కెట్‌లో విక్రయించబడుతున్నాయి లేదా పేదలకు చేరేలోపు వేరే చోటికి పంపబడతాయి. ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ (ఐసీఆర్ఐఈఆర్) నివేదికలో ప్రస్తుతం రేషన్ దొంగతనం సమస్య తగ్గుముఖం పట్టిందని, అయితే ఇప్పటికీ అది పూర్తిగా తొలగిపోలేదని పేర్కొంది. 2011-12లో 46శాతం రేషన్ దొంగిలించబడిరది. అది ఇప్పుడు 28శాతానికి పడిపోయింది. ఇది ఆందోళన కలిగించే అంశం, ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది.డిజిటల్ వ్యవస్థ లేకపోవడం, అవినీతి దొంగతనానికి ప్రధాన కారణమని చెబుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్ , నాగాలాండ్ , గుజరాత్ వంటి రాష్ట్రాలలో ఎక్కువగా అల్లర్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా డిజిటల్ ట్రాకింగ్ సదుపాయం లేని ఈశాన్య రాష్ట్రాల్లో దొంగతనాల ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. బీహార్, పశ్చిమ బెంగాల్ వంటి కొన్ని రాష్ట్రాలు ఈ విషయంపై దృష్టి పెట్టాయి. బీహార్‌లో రేషన్ దొంగతనం గణనీయంగా తగ్గింది, అది 68.7? నుండి 19.2?కి తగ్గింది. పశ్చిమ బెంగాల్ గురించి మాట్లాడితే 9? మాత్రమే తగ్గింది. అయితే, రేషన్ కార్డును ఆధార్‌తో లింక్ చేయడం, పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్‌లను ఉపయోగించడం వల్ల ఈ మెరుగుదల వచ్చింది. ఉచిత రేషన్‌కు బదులుగా నగదు బదిలీ, వోచర్ లేదా ఫుడ్ స్టాంప్ విధానాన్ని అవలంబిస్తే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని నిపుణులు భావిస్తున్నారు. నిరుపేదలకు నేరుగా ఆర్థిక సహాయం అందితే, ఈ పథకం నిజమైన ప్రయోజనం పొందుతుంది. అలాగే ప్రతి రేషన్ షాపులో డిజిటల్ ట్రాకింగ్ సిస్టమ్ తప్పనిసరి చేయాలి. అభివృద్ధి కోసం ప్రయత్నాలు చేస్తున్నామని నివేదికలో చెప్పినప్పటికీ సమస్య తీరలేదు. దేశంలోని రేషన్ కుడి చేతికి అందేలా, పేదలకు పూర్తి హక్కులు అందేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.

## మరో వారంలో డీఎస్సీ కొత్త సిలబస్ విడుదల

**మెగా డీఎస్సీపై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన జారీ**

**అమరావతి,నవంబర్21(నినాదం):** మెగా డీఎస్సీకి సంబంధించి మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన జారీ చేశారు. మరో వారం రోజుల్లో డీఎస్సీ కొత్త సిలబస్ జారీ చేస్తామని అన్నారు. ఈ మేరకు నోటిఫికేషన్ కంటే ముందుగానే సిలబస్ విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు..మెగా డీఎస్సీపై కూటమి సర్కార్ రోజుకొక్క అప్‌డేట్ విడుదల చేస్తుంది. ఇప్పటికే విడుదలకావల్సిన డీఎస్సీ నోటిఫికేషన్ పలు కారణాల వల్ల వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే తిరిగి ఎప్పుడు జారీ చేస్తారన్న దానిపై స్పష్టత కొరవడిరది. ఎస్సీ వర్గీకరణపై నిపుణుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిన తర్వాతే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల తేదీపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. డీఎస్సీ నోటిఫికేషన్ 2, 3 నెలలపాటు వాయిదా వేసినప్పటికీ అనుకున్న సమయానికి టీచర్ల భర్తీ చేస్తామని గట్టిగా చెబుతుంది.ఇదిలా ఉంటే ఇప్పటి వరకూ ఏపీ విద్యాశాఖ డీఎస్సీ సిలబస్‌కి సంబంధించి నిర్దిష్ట ప్రకటన జారీ చేయలేదు. పాత సిలబస్ ప్రకారంగానే డీఎస్సీ నిర్వహిస్తామని గతంలో చెప్పినప్పటికీ తాజాగా ఈ నిర్ణయంపై యూటర్న్ తీసుకుంది. డీఎస్సీ నిర్వహణకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున అభ్యర్థుల సన్నద్ధత కోసం ముందుగా సిలబస్‌ను విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరో వారం రోజుల్లో డీఎస్సీ సిలబస్‌కు సంబంధించిన ప్రటకన విడుదల చేయనుంది. డీఎస్సీ నోటిఫికేషన్ కంటే ముందుగా సిలబస్‌ను విడుదల చేయాలని మంత్రి నారా లోకేశ్‌కు ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, కంచర్ల శ్రీకాంత్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేష్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు నవంబర్ 20వ తేదీతో ముగిసింది. నవంబరు 19న రాత్రి 8 గంటల వరకు మొత్తం 2,48,174 దరఖాస్తులు అందాయని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, టెట్ ఛైర్మన్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. పేపర్ 1కు 71,655, పేపర్ 2కు 1,55,971, రెండు పేపర్లకు కలిపి 20,546 దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు వివరాల్లో పొరపాట్లు ఉంటే నవంబరు 22లోపు సవరించుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి తెలిపారు. తెలంగాణ టెట్ హాల్ టికెట్లు డిసెంబర్ 26న విడుదలవుతాయి. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి జనవరి 20వ తేదీ వరకు టెట్ ఆన్‌లైన్ పరీక్షలు జరుగుతాయి. ఫిబ్రవరి 5వ తేదీన ఫలితాలను ప్రకటిస్తారు.

## అసెంబ్లీకి రాని వైసీపీ సభ్యులు..

**అమరావతి,నవంబర్21(నినాదం):** ఐదేళ్లు అధికారంలో కొనసాగిన ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్.. మరోసారి ప్రతిపక్షంలో కూర్చున్నారు. కానీ.. ప్రతిపక్ష నేతగా ఆయన నిర్వర్తించాల్సిన బాధ్యత సరిగా నిర్వర్తించడం లేదన్న కామెంట్స్ వచ్చిపడుతున్నాయి.ఐదేళ్లు అధికారంలో కొనసాగిన ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్.. మరోసారి ప్రతిపక్షంలో కూర్చున్నారు. కానీ.. ప్రతిపక్ష నేతగా ఆయన నిర్వర్తించాల్సిన బాధ్యత సరిగా నిర్వర్తించడం లేదన్న కామెంట్స్ వచ్చిపడుతున్నాయి. ప్రతిపక్ష సీట్లో కూర్చున్న ఆయన అసెంబ్లీలో ప్రజల తరఫున వాయిస్ వినిపించాల్సి ఉంది. కానీ.. ఆయన మాత్రం అసెంబ్లీకి వెళ్లడం లేదు. ప్రజలు మాత్రం అసెంబ్లీలో ఆయన వాయిస్ వినాలని కోరుకుంటున్నట్లుగా తెలుస్తోంది. శాసనమండలిలో కొంత మంది నేతలు మాట్లాడుతన్నప్పటికీ అది ప్రజల్లోకి చేరడం లేదు. అదే జగన్ కనుక అసెంబ్లీలో నిలబడి మాట్లాడితే దానికి వచ్చే మైలేజీ మరోలా ఉంటుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. తమకు ఎంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారన్న విషయం పక్కన పెడితే.. ప్రభుత్వంపై ఎంత వరకు పోరాడగలడని అన్నదే ప్రధానం. అయితే.. ఈ విషయం జగన్‌కు ఎందుకు అర్థం కావడం లేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది.టీడీపీ కూటమి ఇటీవల అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే.. అందులోని లోటుపాట్లను అసెంబ్లీ వేదికగా బయట పెట్టాల్సిన జగన్.. మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మీడియా ముఖంగా బడ్జెట్ లోపాలను వివరించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. అసెంబ్లీలో నిలదీస్తే చాలా వరకు మైలేజీ వచ్చేది. మీడియా ముఖంగా మాట్లాడితే అది జనాలకు రీచ్ కాలేదని అంటున్నారు. అసెంబ్లీని కాదనుకొని జగన్ మీడియా సమావేశాన్ని నమ్ముకోవడాన్ని అందరూ తప్పుపడుతున్నారు. ఆరు నెలల క్రితమే కూటమి అధికారం చేపట్టింది. అసెంబ్లీకి జగన్ రావాలంటూ కోరుతూనే ఉంది. కానీ.. ఆయన మాత్రం అలిగి ఇంట్లో కూర్చున్నాడని అంటున్నారు. దాంతో వైసీపీ మీద వ్యతిరేకత మరింత పెరుగుతోందన్న టాక్ వినిపిస్తోంది. జగన్ కోసం టీడీపీ, జనసేనల మీదనా ప్రజల మీదనా అన్న అనుమానాలు వచ్చే ప్రమాదాలూ ఉన్నాయని రాజకీయ నిపుణులు అంటున్నారు. 2025 వరకూ వైసీపీకి అసెంబ్లీకి వెళ్లే అవకాశం ఉండదు. కొత్త బడ్జెట్ పెడితే ఆ సమయంలో మాత్రమే రావాల్సి ఉంటుంది. కానీ.. ఇప్పుడు అందివచ్చిన అవకాశాన్ని వైసీపీ ఎందుకు వినియోగించుకోలేకపోతోందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కొత్త ఏడాది బడ్జెట్ సమావేశాలకు అయినా జగన్ హాజరు అవుతారా అనేది అనుమానంగానే ఉంది. కానీ.. జగన్, ఆయన ఎమ్మెల్యేలు మనసు మార్చుకొని బడ్జెట్ సమావేశాల కోసం అసెంబ్లీకి వస్తేనే ప్లస్ అవుతుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీకి వచ్చి పోరాడితేనే ప్రజల్లో పార్టీకి మైలేజీ పెరుగుతుందనే విషయాన్ని జగన్ సైతం ఎందుకు గుర్తించలేకపోతున్నారా అనేది అర్థం కాకుండా ఉంది. భవిష్యత్తులో అయినా జగన్ వీటిని పరిగణలోకి తీసుకుంటారా లేదా అనేది వేచిచూడాలి మరి.

# వారెవ్వా..
# ఏం వయ్యారం గురూ..

బాలనటిగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. చిన్న వయసులోనే లు, యాడ్స్ అంటూబిగ్ స్క్రీన్ పై సందడి చేసింది. ఆ తర్వాత హీరోయిన్ గా మొదటి తోనే సూపర్ హిట్అందుకుంది. తెలుగు, హిందీలో ఎన్నో చిత్రాల్లో నటించి అలరించింది. ఇప్పటికీ ఈ అమ్మడు క్రేజ్ఏమాత్రం తగ్గట్లేదు.



## Hansika Motwani

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరసన దేశముదురు తో కథానాయికగా తెలుగు తెరకుపరిచయమైంది. మొదటి తోనే నటిగా ప్రశంసలు అందుకుంది. అందం, అభినయంతోయూత్ లో మంచి ఫాలోయింగ్ క్రియేట్ చేసుకుంది. ఈ తర్వాత తెలుగు స్టార్ హీరోలందరి సరసన నటించే ఛాన్స్ కొట్టేసింది. తెలుగులో ఈ అమ్మడు నటనకు కుర్రాళ్లు ఫిదా అయిపోయారు. కొన్నాళ్ల క్రితమే టాలీవుడ్ టూ బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. తెలుగులో ఎంతో మంది స్టార్ హీరోలతో కలిసి నటించింది. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ హోదా తెచ్చుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే 2022లో తన స్నేహితుడి సోహైల్ కతూరియాను వివాహం చేసుకుంది. పెళ్లి తర్వాత కొద్ది రోజులుగా లకు దూరంగా ఉంటున్న హన్సిక.. ఇప్పుడు ఇండస్ట్రీలో రీఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం బుల్లితెరపై పలు రియాల్టీ షోలలో జడ్జిగా వ్యవహరి స్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ అమ్మడు తాజాగా షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుం టున్నాయి. మోడ్రన్ కమ్ ట్రెడిషనల్ వేర్ లో దిమ్మతిరిగే ఫోజులతో మతిపోగొట్టేస్తోంది హన్సిక.



సోయగం
Soyagam